AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య   సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 143 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 03-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




హిమాచల్‌లో జల విలయం..
51 మంది మృతి.. రెడ్ అలర్ట్ జారీ!



ఏపీ కేడర్ ఐపీఎస్ అధికారి
సిద్ధార్థ్ కౌశల్ రాజీనామా!

## వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరు



- ఇళ్ల పట్టాల కేసులో వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరైంది.
- ఈ మేరకు వల్లభనేనికి వంశీకి నూజివీడు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మిగతా 2లో

టీడీపీలో కమిట్మెంట్ ఉన్న కార్యకర్తలు ఉన్నారు కాబట్టే గత వైసీపీ రాక్షస పాలనలో ధైర్యంగా పోరాడగలిగామని విద్యా, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

ఈ క్రమంలో కార్యకర్తే అధినేత అనే మాటను శిరసావహిస్తూ.. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను మంత్రి లోకేష్ నేరుగా కలుసుకుని వారికి అండగా నిలుస్తున్నారు.

వైసీపీ పాలనలో ఆ పార్టీ నాయకులు వేధింపులకు గురై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం ఆర్మేనిపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త షేక్ అల్లాబక్షును కుటుంబంతో సహా ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మంత్రి మాట్లాడారు.

వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## దిగులొద్దు.. అండగా ఉంటాం’

**భూమి విషయంలో అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తా**

టీడీపీలో కమిట్మెంట్ ఉన్న కార్యకర్తలు ఉన్నారు కాబట్టే గత వైసీపీ రాక్షస పాలనలో ధైర్యంగా పోరాడగలిగామని విద్యా, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ క్రమంలో కార్యకర్తే అధినేత అనే మాటను శిరసావహిస్తూ.. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను మంత్రి లోకేష్ నేరుగా కలుసుకుని వారికి అండగా నిలుస్తున్నారు.




## జగన్, వైసీపీ డ్రామాలను యువత గమనించాలి



- గత ఐదేళ్లలో ఉద్యోగాల్లేక 2,400 మంది నిరుద్యోగుల ఆత్మహత్య
- యువతను రెచ్చగొట్టేందుకు వైసీపీ శ్రేణులు కుట్రలు చేస్తున్నాయని ఆరోపణ

గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో పరిశ్రమలు రాకపోగా, ఉన్నవి కూడా తరలిపోవడంతో తీవ్రమైన నిరుద్యోగ సమస్య తలెత్తిందని, దాని ఫలితంగా సుమారు 2,400 మంది మిగతా 2లో

## అమెరికా.. మమ్మల్ని ఆదుకోండి

రష్యా-ఉక్రెయిన్ యద్ధాన్ని ఆపేశానని ఇది వరకే బడాయి కబుర్లు చెప్పిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్..

రష్యా-ఉక్రెయిన్ యద్ధాన్ని ఆపేశానని ఇది వరకే బడాయి కబుర్లు చెప్పిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తాజాగా ఉక్రెయిన్‌పై రష్యా చేసిన అతిపెద్ద దాడిపై ఏం చెబుతారు?, ఇదే మాటను ఇప్పుడు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఆవేదనతో కూడిన స్వరంతో ప్రశ్నిస్తున్నారు. మిగతా 2లో



## దుకాణం సర్దుకుని సౌతాఫ్రికా వెళ్లిపోతావు!

‘బిగ్ బ్యూటిఫుల్ బిల్లు విషయంలో ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ , అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య విభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే.



‘బిగ్ బ్యూటిఫుల్ బిల్లు విషయంలో ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ , అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య విభేదాలు తలెత్తిన సంగతి మిగతా 2లో

## ల్యాండ్ పూలింగ్ స్కీం -2025కు నోటిఫికేషన్

ఏపీ రాజధాని నగరం అమరావతి మినహా మిగిలిన రాజధాని ప్రాంతంలో భూసమీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ రాజధాని ప్రాంత ల్యాండ్ పూలింగ్ స్కీం-2025 రూల్స్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

ప్రజా రాజధాని నిర్మాణానికి అవసరమైన ప్రాజెక్టులు ఎయిర్‌పోర్టులు, పోర్టులు, ఇతర వసతులు కల్పించేందుకు స్వచ్ఛంద భూసేకరణ యంత్రాంగం అవసరమని సీఆర్‌డీఏ ప్రభుత్వానికి ప్రతిపాదించింది.




అమరావతి: ఏపీ రాజధాని నగరం అమరావతి మినహా మిగిలిన రాజధాని ప్రాంతంలో భూసమీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ రాజధాని ప్రాంత ల్యాండ్ పూలింగ్ స్కీం-2025 రూల్స్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రజా రాజధాని నిర్మాణానికి అవసరమైన మిగతా 2లో

## సోషల్ మీడియాను ఆయుధంగా వాడండి

**వైసీపీ యువజన విభాగంతో అధినేత జగన్ కీలక సమావేశం**

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను యువత ప్రశ్నించాలని పిలుపు

పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేయడంపై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం



ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో యువత కీలక పాత్ర పోషించాలని మిగతా 2లో

## ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలను టార్గెట్ చేస్తున్నారు



- రాష్ట్రంలో ప్రణాళిక లేని పాలన సాగుతోందన్న సబిత
- కాంగ్రెస్ పార్టీ వాళ్లకే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నారని ఆరోపణ
- అధికారులను ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తోందని వ్యాఖ్య

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక లేకుండా పాలన సాగిస్తోందని, పార్టీ కండువా ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తూ పక్షపాతం చూపుతోందని మహేశ్వరం మిగతా 2లో

## ఆ సన్నాసుల గురించి పట్టించుకోకండి

అధ్యక్షులుగా ఎవరు ఉన్నా బీజేపీ పార్టీకి కార్యకర్తలే నిజమైన నాయకులు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అధ్యక్షుడిగా నేను ఉన్నా మరొకరు ఉన్నా కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అన్నారు. 14 కోట్ల మంది సభ్యులు కలిగిన బీజేపీ పార్టీలో సభ్యత్వం కలిగి ఉండటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు.



అధ్యక్షులుగా ఎవరు ఉన్నా బీజేపీ పార్టీకి కార్యకర్తలే నిజమైన నాయకులు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.అధ్యక్షుడిగా నేను ఉన్నా మరొకరు ఉన్నా కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అన్నారు. 14 కోట్ల మంది సభ్యులు కలిగిన బీజేపీ పార్టీలో మిగతా 2లో

గోదావరి, కృష్ణా జలాలపై తెలంగాణకు నీటి కేటాయింపులు, హక్కుల సాధన కోసం స్పష్టమైన విధానంతో ముందుకు వెళతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు పక్కాగా నీటి కేటాయింపులు జరిపిన తర్వాతే మిగులు, వరద జలాలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.

మిగులు, వరద జలాల్లోనూ రెండు రాష్ట్రాల మధ్య నిష్పత్తి ప్రకారం కేటాయింపులు జరగాలని స్పష్టం చేశారు

గోదావరి – కృష్ణా బేసిన్‌లో తెలంగాణ నీటి వాటా అన్న అంశంపై పూలె ప్రజాభవన్ లో ప్రజా ప్రతినిధులకు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి, ఇతర మంత్రివర్గ సహచరులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

జల వివాదాలపై చారిత్రక పరిణామాలు, రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలు, తెలంగాణలో చేపట్టిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులు, చట్టాలను ఉల్లంఘించి ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న ప్రాజెక్టులు, అడ్డుకోవడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాల వంటి అన్ని అంశాలపై సమగ్రమైన వివరాలు అందించారు.

## నూటికి నూరుశాతం ఆ పనిచేసి తీరుతాం

**అవన్నీ తెలంగాణ ప్రజలకు తెలియాలి.**

**వివాదాలు సృష్టించే విధానం సరైనది కాదు.**

**ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం ఇవ్వాలి.**

**ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితులు వచ్చేవి కాదు.**




గోదావరి, కృష్ణా జలాలపై తెలంగాణకు నీటి కేటాయింపులు, హక్కుల సాధన కోసం స్పష్టమైన విధానంతో ముందుకు వెళతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు పక్కాగా నీటి కేటాయింపులు జరిపిన తర్వాతే మిగులు, మిగతా 2లో

## బనకచర్లను అడ్డుకోవడంలో సక్సెస్ అయ్యాం




- గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టను అడ్డుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం సక్సెస్ అయిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు
- ఈ మేరకు ఆయన ఓ ప్రకటను విడుదల చేశారు.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించిన తలపెట్టిన గోదావరి-బనచకర్ల అనుసంధాన ప్రాజెక్టకు పర్యావరణ అనుమతులు ఇవ్వలేమనే విషయాన్ని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తేల్చి చెప్పిందని పేర్కొన్నారు.

## ప్రగతి-శీల విద్యార్థి ఉద్యమ నాయకులు

# కోలా-శంకర్ బాటలో పయనించాలి




ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు బిక్షపతి, పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమార్ పిలుపు...

**ఆలేరు జూలై 2 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విద్యార్థులను ఐక్యం చేసి ప్రగతి బాటలో నడిపించిన విద్యార్థి ఉద్యమ నాయకులు కోలా శంకర్ అని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బెజాడి కుమార్ అన్నారు. బుధవారం నాడు కోలా శంకర్ 35వ వర్ధంతి కార్యక్రమాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయం, ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామలలో వేరువేరుగా నిర్వహించారు. కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కొలనుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన బిగిపిడికి జెండాను పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో సాధారణ గీతా కార్మిక కుటుంబంలో జన్మించిన శంకర్ చదువుకునే విద్యార్థి దశలోనే విద్యావ్యవస్థలోని లోపాలను ప్రశ్నిస్తూ, విద్యార్థులను ఐక్యం చేసి ఎన్నో ఉద్యమాలు నడిపారని గుర్తు చేశారు. కేవలం విద్యార్థి నాయకుడిగానే కాకుండా, రైతు కూలీ సమస్యలపై, కార్మికుల సమస్యలు, మహిళల సమస్యలపై నిత్యం పోరాటాలు చేసి ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదించారని చెప్పారు. కోలా శంకర్ చేస్తున్న పోరాటాలను చూసి ఓర్వలేని అరాచక శక్తులు ఆయనను అన్యాయంగా హత్య చేశారని అన్నారు. శంకర్ అన్నను హత్య చేసినంత మాత్రాన ఆయన సాగించిన ప్రజా ఉద్యమాలు ఆగమని, ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను మరింత ముందుకు తీసుకు వెళ్తామని తెలిపారు. సమాజంలో దోపిడీ, పీడనలు ఉన్నంతవరకు కోలాశంకర్ లాంటి అమరవీరులు ఇచ్చిన చైతన్యంతో ప్రజా ఉద్యమాలు, విద్యార్థి ఉద్యమాలు నిత్యం కొనసాగుతూనే ఉంటాయని స్పష్టం చేశారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి మతం పేరుతో మనుషుల్ని విభజిస్తూ, పాలించి అడవులలోని ఆదివాసీలను చంపడమే లక్ష్యంగా ఆపరేషన్ కగార్ ను చేపట్టారని ఆరోపించారు. అడవులలోని ఖనిజ సహజ సంపదను దోచుకునే కుట్రలో భాగంగానే ఈ బూటకపు ఎన్కౌంటర్లను చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలు, ప్రజాస్వామికవాదులు వ్యతిరేకించాలని కోరారు. ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా ముందుకు వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ లతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క గ్యారంటీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. యువతరానికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఎలాంటి నోటిఫికేషన్లు వేయకుండా యువత జీవితాలతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను గుర్తించి ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేసి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కెసిఆర్ కు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు అధ్యక్షులు పద్మ సుదర్శన్, కార్యదర్శి గడ్డం నాగరాజు, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆర్ సీత, నాయకులు బాల మల్లేష్, కొమురయ్య, మధు, తలారి వెంకటేష్, గోపాల్ రెడ్డి, శ్రీకాంత్, మారుజోడు సిద్దేశ్వర, ఎలగందుల సిద్ధులు, గడ్డం కార్తీక్, శిఖలం కుమారస్వామి, వెంకటేష్, మహేష్, సుంచు రాములు, వంగాల నరసింహారెడ్డి, ఆర్ ఉదయ్, పైసా రామదాసు, క్రాంతి, భాను, వడ్లకొండ నాగరాజు, చీరబోయిన బాలకృష్ణ, ఆకుల కృష్ణ, పాకాల నరేష్, అశోక్, సరిత, తదితరులు పాల్గొన్నారు....

## సీగాచి పరిశ్రమ ఘోర ప్రమాదంలో క్షతగాత్రులను పరామర్శించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ





మాంసపు ముద్దలుగా మారినా కార్మికులు.. గోరకలి... బాధితుల ఆర్తనాదాలు..

**రంగారెడ్డి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** పటాన్ చెరు మండలం పాశమైలారంలోని సిగాచీ కంపెనీలో జరిగిన ఘోర ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతుందని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్. శేరిలింగంపల్లి 106 డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, ఎంబీసీ రాష్ట్ర చైర్మన్ జరిపేటి జైపాల్, మదీనాగూడలోని ప్రనామ్, అర్చన ఆసుపత్రులలో పాశం మైలారం ఫార్మా కంపెనీలో జరిగిన దుర్ఘటనలో గాయపడిన వారిని బుధవారం పరామర్శించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఇప్పటివరకు 43మంది కార్మికులు మరణించగ ఇంకా పలువురి మృతదేహాలు లభ్యం కాలేదు. మరోవైపు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నిన్న సాయంత్రం భారీ వర్షం పడడంతో సహాయక చర్యలు నిలిచిపోగా.. ఉదయం తిరిగి ప్రారంభమయ్యాయి. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ఘటనాస్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారాన్ని ప్రకటించారు. కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఇంత ఘోరం జరిగిందన్న సీఎం ఆగ్రహించిన విషయం తెలిసిందే,సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేసి విచారణ ముమ్మరం చేశారు. ఎఫ్ఐఆర్ లో పోలీసులు సంచలన విషయాలు నమోదు చేశారు. సిగాచీ కంపెనీలో పాత మిషనరీనే ఇంకా వాడుతున్నారని.. కొత్త మిషనరీ తీసుకురావాలని ఎన్నిసార్లు చెప్పిన వినిపించుకోలేదని సాయి యశ్వంత్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ఉద్యోగుల మరణాలకు కంపెనీయే కారణమని ఫిర్యాదులో తెలిపారు. దీంతో పోలీసులు ఆ కోణంలో విచారణ జరుపుతున్నారు. ఎట్టకేలకు కంపెనీ ప్రతినిధులు ఘటనాస్థలానికి వచ్చినట్లు వచ్చారు.మరోవైపు ఇవాళ ప్రమాద స్థలాన్ని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, టీపీసీసీ ఇంచార్జ్ మీనాక్షి.. నటరాజన్



మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి పరిశీలించారు. మృతుల కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించారు. ప్రమాదస్థలం భయానకంగా ఉందని మీనాక్షి అన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న మంత్రి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ బీర్ల











**యాదగిరిగుట్ట జూలై 2 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టి, మైనార్టీ శాఖల మంత్రి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మంత్రి పదవి చేపట్టిన అనంతరం మొదటిసారిగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు, మదనపు కలెక్టర్ భాస్కరరావు, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి, స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను ఆలయ ఈవో వెంకట్రావు అందజేశారు. అనంతరం వారు యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు ఎగ్గడి స్వప్న బాల మల్లేష్ గృహప్రవేశానికి వారు హాజరయ్యారు. ఇందిరమ్మ గృహ నిర్మాణం తొందరగా పూర్తి చేసుకుని గృహప్రవేశం చేస్తే ఇంటి యాజమానికి గృహప్రవేశం సందర్భంగా ఈ యాట (పొట్టేలు) ను బహుమతిగా ఇస్తానని గతంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీ మేరకు యాటను అందజేసిన వారు



లబ్ధిదారులతో కలిసి ఇంట్లో పాల్గొనించి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున బీర్ల ఐలయ్యకుటుంబ సభ్యులకు పట్టు వస్త్రాలను అందజేశారు. అనంతరం గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## మురుగు కాలువలను శుభ్రం చేయించిన పంగరెక్క






**భువనగిరి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో బుధవారం నాడు మున్సిపల్ సిబ్బందితో తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పంగరెక్క స్వామి మున్సిపల్ సిబ్బందితో మురుగు కాలువలను శుభ్రం చేయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం సీజన్లో రీజనల్ వ్యాధులు ప్రబలిల్లే అవకాశం ఉన్నందున ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్స్ సభ్యులు యుద్ధబోయిన సబితా గోపాల్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

## గుర్రంకొండ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం చైర్మన్గా రాములు ఎన్నిక



**ఆలేరు జూలై 2 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గొరనకొండ గ్రామంలోని నార్మల్ మదర్ డైరీ పాలకేంద్రం చైర్మన్గా కాంగ్రెస్ అభ్యర్థి మద్దబోయిన రాములు బుధవారం నాడు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ఈ విజయం సాధించానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తండా యాదగిరి, పర్నే వేణు, బాకి రామ్ మల్లయ్య, లగ్గాని కుమార్, బందారపు మధు, భీమగాని శ్రీనివాస్, పాల సహకార సంఘం డైరెక్టర్లు తండ ఉప్పలయ్య, కొలనుపాక సత్యనారాయణ, ఉడుగుల శంకర్, నకిరేకంటి రామ్ నరసయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## ఇందిరమ్మ ఇల్లను త్వరగా నిర్మించుకోవాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** ఇందిరమ్మ గృహాలను త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్ వాన్ లబ్ధిదారులకు వారం సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణ పరిధిలోని 13వ వార్డు టేక్రీయల్ లో ఇద్దరు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందించి ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదవారు కూడా గౌరవంగా సొంత ఇంటిలో నివసించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని గృహనిర్మాణ శాఖ అధికారుల సూచనల మేరకు నాణ్యతగా త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకొనుటకు లబ్ధిదారులకు సహకారం అందించాలని హౌసింగ్ పీడీ విజయ్ పాల్ రెడ్డి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్, గృహనిర్మాణ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా ఉపాధ్యక్షునికి కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**ఆలేరు జూలై 2 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన జల్లి నరసింహులు గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన విషయం తెలుసుకున్న ఆలేరు కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం ఆధ్వర్యంలో బుధవారం నాడు శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘాన్ని బలోపేతం చేస్తూ, గొర్రెల కాపర్ల సమస్యలపై నిరంతరం పోరాడాలని కోరారు. అనుకూలంగా స్పందించిన ఆయన గొర్రెల, మేకల పెంపకం దారుల సంవత్సర పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు పత్తి వెంకటేష్, జూకంటి ఉప్పలయ్య, కొన్నే మల్లేష్, బుడిగే సిద్ధులు, ఎగ్గిడి అబ్బులు, ఎమ్మే భాస్కర్, తీరబోయిన కృష్ణ యాదవ్, నంద ఐలయ్య, పాశం జంపయ్య, చిమ్మి భాను ప్రసాద్, చిన్నం శంకర్, గుండె నరసయ్య, తదితరులు పాల్గొన్నారు...

## పలువురికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి



**ఆలేరు జూలై 2 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని నాగాయిపల్లి తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దరావత్ స్వామి నాయక్ మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బుధవారం నాడు పుటాహుటిన స్వామి నాయక్ నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. అనంతరం ఆత్మకూర్ ఎంమండలంలోని సర్వేపల్లి గ్రామానికి చెందిన నిమ్మ శేఖర్ రెడ్డి మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకున్న ఆమె మృతురాలి భౌతిక దేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## మంత్రి లక్ష్మణ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నేతలు



**యాదగిరిగుట్ట జూలై 2 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాకు మొదటిసారి వచ్చిన జిల్లా ఇంచార్జి మంత్రి, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ ను బుధవారం నాడు ఎంఆర్పిఎస్ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. సానుకూలంగా స్పందించిన ఆయన తన శాఖల పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాదిగ, జిల్లా నాయకులు బూడిద జాని మాదిగ, మండల అధ్యక్షులు ప్రేమ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు....

## మంత్రులను కలిసిన ఉపేందర్ రెడ్డి



**ఆలేరు జూలై 2 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, వికలాంగుల శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి బుధవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.

## తమన్న చేతులమీదుగా ఇంటర్నేషనల్ గ్లోరీ అవార్డు అందుకున్న లిటిల్ ఫ్లవర్ పాఠశాల



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూలై 2 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల "పర్ఫార్మెన్స్ స్కూల్ ఇన్ అకాడమిక్ ఎక్సలెన్స్ - 2024-25" కేటగిరీలో ఇంటర్నేషనల్ గ్లోరీ అవార్డు-2025 కు ఎంపికైంది. మంగళవారం ముంబయిలోని జుహూ ప్రాంతంలో జరిగిన అవార్డు ప్రదాన కార్యక్రమంలో ప్రముఖ సినీనటి తమన్నా ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ షేక్ అబ్దుల్ షఫీకి ఈ అవార్డు అందజేశారు. పాఠశాల కు అంతర్జాతీయ స్థాయిలో అవార్డు లభించడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షఫీ మాట్లాడుతూ %-% "ఈ అవార్డు మా బాధ్యతను మరింత పెంచింది. తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా విద్యార్థులను గుణాత్మకంగా తీర్చిదిద్దేందుకు మరింత కృషి చేస్తాం," అని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం లబ్ధి పొందుతున్న విద్యార్థులు





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూలై 2 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండల్ బాబాపూర్ గ్రామంలో ఉన్న ఎంపీ యు పి ఎస్ పాఠశాలలో వెళ్లినప్పుడు మధ్యాహ్న భోజనం సమయానికి అక్కడ ఉండి అఖండ భూమి విలేక పరిశీలించడం జరిగింది . విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రధాన ఉపాధ్యాయుడు గారికి కలిసి పాఠశాల విషయాలు చర్చించడం జరిగింది . పాఠశాలల్లో 51 మంది విద్యార్థులు ఉన్నారని ప్రధాన ఉపాధ్యాయ శేఖర్ వివరాలు వెల్లడించారు 51 మంది విద్యార్థులకు ఆరుగురు(6) ఉపాధ్యాయులు ఉన్నారని ఆయన చెప్పారు మేము గ్రామ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నాము ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని విద్యార్థుల భవిష్యత్తు కోసం అనుభవం ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులని కోరుతున్నాం ఇప్పటికైనా గ్రామ పెద్దలు మమ్మల్ని సహకరించాలని కోరుతున్నాం

## పాల్వంచ, రామారెడ్డి, మాచారెడ్డి మండలాల్లో పలు ప్రారంభోత్సవాలు చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి

కుల సంఘాలను బలోపేతం చేయడానికి వారికి తన వంతు కృషి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** కుల సంఘాలను బలోపేతం చేయడానికి తన వంతు కృషిగా పనులు నిర్వహించి ప్రారంభోత్సవాలు జరుపుతున్నట్లు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం కామారెడ్డి నియోజకవర్గంలోని పాల్వంచ, రామారెడ్డి, మాచారెడ్డి మండలాల్లో పాల్వంచ, రామారెడ్డి, మాచారెడ్డి మండలాల్లోని పరిద్ పేట్, రెడ్డి పెట్, ఆరేపల్లి, అంతంపల్లి, లక్ష్మీ రావులపల్లి గ్రామాలలో పలు కుల సంఘాల ఆలయాలు, సంఘాల భవనాలు, ఆలయాల స్లాబ్, బోరు మోటార్ లు , ఫంక్షన్ హాల్ రేకుల షెడ్డులు ఎమ్మెల్యే సొంత నిధులతో పలు పనులు చేపట్టి ప్రారంభించారు. అన్ని సంఘాలను బలోపేతం చేసి ఐక్యంగా అభివృద్ధిలో ముందుండే విధంగా వారికి తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులతో పాటు ఆయా గ్రామాల కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పర్యటనకు వచ్చిన పిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త కు సన్మానం...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** జహీరాబాద్ పార్లమెంట్ ఇన్చార్జిగా ఇటీవల నియామకమైన ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,పీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా కామారెడ్డి పర్యటన కు వచ్చిన కల్కి మానవ సేవా సమితి, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో కల్కి ఆలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందనీ ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను ఆకాంక్షించాలని, ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు,ఆలయానికి విచ్చేసిన పిసిసి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావును సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గంప ప్రసాద్,ఆలయ సేవకులు ఎర్రం విజయ్,ఎర్రం సూర్యకాంతం, నాయకులు గోనె శ్రీనివాస్,కిరణ్, సర్వర్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం

జూలై 9న జరిగే అఖిల భారత సమ్మె ను విజయవంతం చేద్దాం!!



**బెల్లంపల్లి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా కైరిగూడ ఉపరితల గనిపై కార్మిక సంఘాల ఐక్య వేదిక గేటు మీటింగ్ లో ఈ నెల 9న జరగబోయే సమ్మెలో పాల్గొనాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ...నాలుగు లేబర్ కోడుల రద్దు.ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణకై దేశ వ్యాప్తంగా జూలై 9న జరిగే అఖిల భారత సమ్మె విజయవంతంను చేయాలని.సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు.సమ్మెలో సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలి.కార్మిక చట్టాల రద్దు,ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ,కనీస వేతనాల పెంపు,ఉద్యోగ భద్రత,ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై, జరుగుతున్న సార్వత్రిక సమ్మె అన్నారు. మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల ప్రవేటి కరణ నిలిపివేయాలని,బొగ్గు ఆధారిత పరిశ్రమలను నెలకొల్పాలని,ఉపాధి అవకాశాలను కల్పించాలని,8.గంటల పని దినాన్ని పరిరక్షించాలని,కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000/- రూపాయలు ఇవ్వాలని తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలనీ డిమాండ్ వారు చేశారు.సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు జూలై 9న జరిగే సమ్మెలో పాల్గొనీ విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో హెచ్ ఎం ఎస్ బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ పత్యం రాజబాబు,శివ ప్రసాద్,ఐ ఎఫ్ టీ యూ రాష్ట్ర నాయకులు ఎండి.చాంద్ పాషా,పి. శ్రీనివాస్,టీ ఎన్ టీ యూ సీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.మాణిరామ్ సింగ్,మేకల రాజయ్య,ఎం.తిరుపతి,చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు...

## వీరభద్రాన్ని పరామర్శించిన మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోటయ్య



**వైరా జూలై 2 (అఖండ భూమి న్యూస్):** సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడికాలు మోకాళ్ళకు తీవ్ర గాయమై వైద్య చికిత్స అనంతరం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధినేని కోటయ్య, సిపిఎం జిల్లా నాయకులు నంద్ర ప్రసాద్, మండల నాయకులు మల్లయ్య తో కలిసి బుధవారం నాడు వీరభద్ర నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలలో నిరంతరం బిజీగా ఉండే వీరభద్రం త్వరగా కోలుకొని ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ నాయకులు కొంగర సుధాకర్, అమరనేని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు, గర్భిణులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలి

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు నాణ్యతతో కూడిన పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని మాత్రమే అందించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. మహిళ , శిశు అభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మహిళా, శిశు సంక్షేమ శాఖ పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముందు శ్యామ్, మామ్ పిల్లల శాతం అంగన్వాడీల వారీగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ఉన్న పౌష్టికాహారలోప పిల్లలకు ప్రత్యేక పౌష్టికాహారం అందించి క్రమం తప్పకుండా వారి ఎత్తు బరువులు కొలిచి వారు ఆరోగ్యవంతమైన పిల్లలుగా ఎదిగేల చర్యలు తీసుకోవాలి అన్నారు. వర్షాకాలం వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున అంగన్వాడి పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ వేడి ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలను విసిట్ చేసేటప్పుడు చిన్నారులు హాజరు శాతం తక్కువగా ఉంటుందని ఇకనుండి అంగన్వాడి కేంద్రాల్లో రిజిస్టర్ అయిన పిల్లలందరూ తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు వచ్చేలా జిల్లా సంక్షేమ అధికారి, సిడిపిఓలు, సూపర్వైజర్లు ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలను విజిట్ చేయాలని అలాగే అంగన్వాడి కేంద్రాల్లో గుర్తించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాల నిర్మాణం మరియు వాటర్, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్ మొదలగు పనుల గురించి చర్చించి ఆయా నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ సందర్భాలలో గృహహింసకు గురైన మహిళలకు సఖి కేంద్రం ద్వారా సేవలు అందించాలని, అనాధ పిల్లల దత్తత, వివిధ సందర్భాల్లో రిస్కు చేసిన బాలలకు సంరక్షణ చర్యలు తీసుకోవాలని, న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్లో చిన్నారులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, డి ఎం అండ్ హెచ్ వో చంద్రశేఖర్, ఈ ఈ పిఆర్, విద్యుత్తు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు,సిడిపిఓ లు, సూపర్వైజర్లు, మహిళా మరియు శిశు సంక్షేమశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ సివిల్ సప్లై హమాలీలు సమ్మె నోటీసులు అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో. 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె భాగంగా సివిల్ సప్లై అధికారి బిక్షపతికి బుధవారం సమ్మె నోటీసు ఏఐటీయూసీ. సివిల్ సప్లై హమాలి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ. కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి బాలరాజు మాట్లాడుతూ. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె 9వ తేదీన భారతదేశంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ఈ సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు , ప్రజాసంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని , సివిల్ సప్లై అమాలి కామారెడ్డి జిల్లా కామారెడ్డి ,ఎల్లారెడ్డి, దోమకొండ, సదాశివ నగర్, బాన్సువాడ, బిచ్కుంద, పిట్లం, 7 ఎమ్మెల్యే ప్యాంట్లు ఈ సమ్మెలో పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ సమయం కార్మికులకు కనీస వేతనాలు పని భద్రత పిఎఫ్ ఈఎస్ఐ మహిళా కార్మికులకు పని భద్రత, జిల్లాలో సొంత గోదాములు నిర్మించాలని గోధుమల దగ్గర కార్మికులకు వర్షానికి ఎండకు సరైన సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. సివిల్ సప్లై అమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని , 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ విధానం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికులకు ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు. ఎనిమిది గంటల నుండి పని 12 గంటలు పెంచుతున్న పనిభారాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రైవేటు రంగాలకు, వ్యవసాయ రంగం కూడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడానికి కేంద్ర ప్రభుత్వము అడుగులు ముందుకు వేస్తుందని అన్నారు. అందులో భాగంగా అన్ని రంగాలు 9వ తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అమాలి ఏఐటీయూసీ అనుబంధం. సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్ దశరథ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలరాజు, సివిల్ సప్లై హమాలీ కామారెడ్డి జిల్లా నాయకులు బాజీ మైపాల్, భీమయ్య పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న సిరియంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలి

పిడిఎస్యు ఆధ్వర్యంలో నిరసన...




**ఆలేరు జూలై 2 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 7200 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయాలని జూలై 2 నుండి 4 వరకు డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలల బంద్ జరుపుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోనిపాక లో పీడీఎస్యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్, ఫ్లీజ్ రియంబర్స్మెంట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్లాలంటే ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా ఫీజు మొత్తం చెల్లించుకునే పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. ఫీజు కట్టలని పేద విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను, ప్రభుత్వ విద్యను బ్రష్టు పట్టించే పాలన కొనసాగిస్తున్నదని మండిపడ్డారు. పేద విద్యార్థులను విద్యకు దూరం చేయాలనే లక్ష్యంతో పాలకవర్గాలు చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్య ఉద్యమాలు నిర్వహించి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, నాయకులు మధు, మహేష్, మామిడాల మధు, కోలా క్రాంతి, గడ్డం కార్తీక్, ఉదయ్, భాను చందర్, పాకాల నరేష్, తదితరులు పాల్గొన్నారు....

## అనుమతి అక్కడ.. అనధికారికంగా ఇక్కడ



| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 9 | 45-NIZAMABAD | 45252 | KSHATRIYA JUNIOR COLLEGE | H.No.3-58/1 to 3, NH-63, Chepur-ARMUR-NIZAMABAD | PRIVATE UNAIDED | GENERAL |
| 10 | 45-NIZAMABAD | 45256 | ALPHORES JUNIOR COLLEGE | 3-14-12/2, Beside: PISSA MALLANNA TEMPLE , YOGESHWARA | PRIVATE UNAIDED | GENERAL |




-క్షత్రియ కు అనుమతి చేపూరులో..
-అనధికారికంగా నడిపేది హౌసింగ్ బోర్డులో..
-కనీసం ఫైర్ పర్మిషన్ లేదు..
-డిఐఈఓ కు ఫిర్యాదు చేసిన గిరిరాజ్..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 2 (అఖండ భూమి న్యూస్):**ఆర్మూర్, క్షత్రియ ఇంటర్మీడియట్ కళాశాలకు చేపూర్ లో అనుమతి పొంది మూడు సంవత్సరాలుగా అనధికారికంగా హౌసింగ్ బోర్డ్ లో క్షత్రియ కళాశాల నడుపుతున్నారని గిరిరాజ్ ప్రెస్ క్లబ్ భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షత్రియ ఇంటర్మీడియట్ కళాశాలకు చేపూర్ లోని క్షత్రియ కళాశాలకు అనుమతి పొంది అక్రమంగా, అనధికారికంగా ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గత మూడు సంవత్సరాలుగా విద్యాశాఖ ఎలాంటి అనుమతులు లేకున్నా నిర్వహిస్తున్నారని అన్నారు, అందులో 4 వందల నుండి 5వందల మంది పిల్లలు చదువుతున్నారని, గ్రౌండ్ ఫ్లోర్ లో కాంప్లెక్స్ షాపులకు అద్దెకు ఇచ్చి పైనున్న ఫ్లోర్లలో ఇంటర్మీడియట్ క్లాసులు నడుపుతున్నారని ఆయన ఆరోపించారు. కనీసం ఫైర్ పర్మిషన్ కూడా లేదని, జరగరాని సంఘటన జరిగితే క్షత్రియలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు ఏం కావాలని ఆయన ప్రశ్నించారు. సోమవారం డిఐఈఓ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై విద్యాశాఖ అధికారులు అనధికారికంగా నడుపుతున్న క్షత్రియ కళాశాలపై చర్య తీసుకోవాలని ఆయన కోరారు.

## ముఖ్యమంత్రిని కలిసిన సిపిఎం నేతలు...





**హైదరాబాద్ జూలై 2 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నేతృత్వంలోని ప్రతినిధుల బృందం బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వారు ముఖ్యమంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు. నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ దినపత్రిక సంపాదకులు రాంపల్లి రమేష్, సీజీఎం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు....

## ఇందిరా సౌర గిరిజనుల వికాసం పథకం ను సద్వినియోగం చేసుకోవాలి

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధ్యక్షతన ఇందిర సౌర గిరిజల వికాసం పథకం పై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాలను కలిగి పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజనుల పంట భూములను లాభసాటి వ్యవసాయానికి అనుకూలంగా మలిచేందుకు ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలో గిరిజన పోడు పట్టాలు పొందిన లబ్ధిదారులకు బోరు మోటర్, సోలార్ పంప్ సెట్లు మంజూరు చేసి వాటిని వినియోగంలోకి తీసుకువచ్చి వాటి ద్వారా కూరగాయలు, పండ్ల తోటలు సాగు చేసుకుని అభివృద్ధి చెందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారులు ఈ పథకము కొరకు సంబంధిత మండల అభివృద్ధి అధికారి కార్యాలయము నందు దరఖాస్తు చేసుకోవలసినదిగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి భోగా నికిత అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చందర్ నాయక్, కామారెడ్డి ఆర్డీఓ వీణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సతీష్ యాదవ్, డి ఆర్ డి ఓ సురేందర్, డిపిఓ మురళి, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా ఉద్యానవన అధికారి జ్యోతి, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ప్రారంభం

**జూలై 2 (అఖండ భూమి న్యూస్):** ఏపీ వ్యాప్తంగా ఇంటింటికీ 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ప్రారంభంమైన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో కూటమి ప్రభుత్వ కొత్త కార్యక్రమం చేపట్టటంతో ముమ్మిడివరం నియోజకవర్గం లో అనాతవరం, ఐ. పోలవరం గ్రామాల్లో స్థానిక శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఏడాది పాలన, సూపర్ 6 అమలుపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రత్యక్షంగా వివరణ కరపత్రాలు పంచుతూ ప్రజల నుంచి అభిప్రాయాని సేకరించారు. కూటమి పాలనలో వివక్ష లేకుండా పథకాలు అందుతున్నాయా లేదా అని లబ్దిదారులను అడుగుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం.. పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అని ఆయన అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో గ్రామవ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని పండగ వాతావరణంలో ప్రారంభించారు. ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న 'సూపర్ 6' హామీల పురోగతిని ప్రజలకు





వివరించారు. సంక్షేమ పథకాల అమలు, కీలక ప్రాజెక్టుల వివరాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేసారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడమే కాకుండా, ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు కూడా స్వీకరించారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల అమలులో వివక్షను ఎదుర్కొన్నారని, కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో 'సూపర్ 6' పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా అందుతున్నాయని వారు హర్షం వ్యక్తం చేసినట్లు దాట్ల సుబ్బరాజు మీడియాకు తెలిపారు. ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పించి, ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చే దిశగా ఈ కార్యక్రమం దోహదపడుతుందని దాట్ల సుబ్బరాజు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగిడి నాగేశ్వరరావు, రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, సాగిరాజు సూరిబాబు రాజు, కాకర్లపూడి రాజేష్, పిన్నమరాజు శివ, పెట్టా శ్రీను, నల్లా రాంజీ మరి కొంతమంది కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్‌ల విద్యుత్ వినియోగదారుల ఐక్య వేదిక ప్రతిఘటనా పిలుపు



ది వైర్ స్టాఫ్

**జూలై 2 (అఖండ భూమి న్యూస్):** విద్యుత్ వినియోగదారుల ఐక్య వేదిక ఓ ప్రకటనను విడుదల చేసింది. విజయవాడలోని అయోధ్య నగర్ అపార్టుమెంట్‌లలో స్మార్ట్‌మీటర్‌లు పెట్టడానికి కొందరు వస్తున్నారని, వారిని అనుమతించకూడదని ఆ ప్రకటనలో పిలునిచ్చింది. ఒకవేళ స్మార్ట్‌మీటర్‌లను ఇళ్లలో పెట్టడానికి వారికి అనుమతిస్తే సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. విజయవాడ: విద్యుత్ వినియోగదారుల ఐక్య వేదిక ప్రకటన ప్రకారం, "నివాసగృహాలకు కూడా స్మార్ట్‌మీటర్‌లు బిగించటం ప్రారంభం అయింది. అయోధ్య నగర్‌లో బిగిస్తున్నారు. స్మార్ట్ మీటర్లను బిగిస్తున్న వారు అదానీ మనుషులు. కానీ కరెంటు డిపార్టుమెంట్ వాళ్ళమని మాయమాటలు చెప్పి, మీటర్‌లు మార్చుతున్నారు. మీటర్‌లు మార్చటం మాత్రమే కాదు. వాళ్ళేదో మనకు మంచి చేస్తున్నట్టు, మీటరు మార్చామని చెప్పి రూ 200, రూ 300లు మామూళ్ళ పేరుతో వసూలు చేస్తున్నారు." అయితే, ఇంతకుముందు ప్రభుత్వ కార్యాలయాలకు, ఆ తరువాత కమర్షియల్ కనెక్షన్లకు(పరిశ్రమలకు, షాపులకు) స్మార్ట్‌మీటర్‌లను బిగించారు. ప్రస్తుతం నివాస గృహాలకు స్మార్ట్‌మీటర్‌లను పెట్టడానికి కొందరు వెళ్తున్నారు. ఈ క్రమంలో విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదికకు చెందిన విజయవాడ శాఖ ప్రకటనను విడుదల చేసింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో షాపు యజమానులు స్మార్ట్‌మీటర్‌లను పెట్టుకున్నారని, కొన్ని చోట్ల తమకు వస్తున్న బిల్లులను చూసి షాపు యజమానులు గుండెలు బాదుకుంటున్నారని విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక తెలియజేసింది. "విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించటం కోసం ముందస్తు చర్యగా స్మార్ట్‌మీటర్‌లు బిగిస్తున్నారు. స్మార్ట్‌మీటర్‌లు బిగించాలంటే మన అనుమతి కావాలి. ఒక సారి స్మార్ట్ మీటరు బిగిస్తే మనం అనుమతించినట్లే. క్రమంగా మన కరెంటు కనెక్షన్ అదానీ చేతికి పోతుంది. కాబట్టి అనుమతించవద్దు. అపార్టుమెంట్‌లలో మీటర్లు క్రింద స్టిల్ట్ ఫ్లోర్ లేక సెల్లార్‌లో ఉంటాయి. చెప్పా పెట్టకుండా బిగించి వెళ్లి పోయే అవకాశం ఉంది. జాగ్రత్తతో చూస్తూ ఉండండి. స్మార్ట్ మీటర్‌లు పెట్టడాన్ని అడ్డుకోండి" అని హెచ్చరించింది. స్మార్ట్ మీటర్‌ల వల్ల ప్రజలకు కలిగే నష్టమేమిటో విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక వివరించింది. ఐక్యవేదిక తెలిపిన దాని ప్రకారం, ఈ మీటరు ఖరీదును వినియోదారుడే భరించాలి. సింగిల్ ఫేజ్ మీటరు ఖరీదు రూ 8,927లు ఉంటుంది. అదే త్రీఫేజ్ మీటరు ఖరీదు రూ 17,286 వరకు ఉంటుంది. ఈ మొత్తాన్ని 93 నెలల పాటు ఇన్‌స్టాల్‌మెంట్‌లుగా బిల్లుతో పాటు వసూలు చేస్తారు. మీటరు అంటే ఒక దానిని కొలవటానికి ఉపయోగపడేది. అంతేగాని నియంత్రించే పరికరం కాదు. కానీ స్మార్ట్ మీటర్ మామూలు విద్యుత్ మీటర్ మాదిరిగా విద్యుత్ వాడకాన్ని రికార్డు చేయటానికి మాత్రమే ఉపయోగించే పరికరం కాదు. ఈ మీటరును రిమోట్ ద్వారా నియంత్రించవచ్చు. దీనికోసం ఇందులో రెండు పరికరాలను ఏర్పాటు చేశారు. అందులో మొదటిది ఏఎంఐ: ఏఎంఐ అంటే అడ్వాన్స్ మీటరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్(అధునాతన మీటరింగ్ మౌలిక సదుపాయాలు)అని అర్థం. ఈ సదుపాయం ద్వారా వినియోగదారుడి ఇంట్లో మీటరున్న ఎక్కడో ఉన్న బ్యాక్ ఆఫీసుకు వైర్‌లెస్ ద్వారా కనెక్షన్ ఉంటుంది. వందల కిలో మీటర్‌ల దూరంలో ఉండి కూడా ఈ స్మార్ట్‌మీటర్‌లను ఆపరేట్ చేయవచ్చు. ఇది చాలా ప్రమాదం. విద్యుత్ మీటరు అంటే మనం ఎంత విద్యుత్ వాడామనే దానిని రికార్డు చేసే పరికరంగాకాక, రిమోట్ నుంచి ఆపరేట్ చేసే పరికరంగా ఈ స్మార్ట్ మీటర్ ఉపయోగపడుతుంది. రెండవ అంశమేంటంటే, ఏఎంఆర్: ఏ సమయానికి ఎంత విద్యుత్ వాడుకున్నారన్నది ఆటోమెటిక్ మీటర్ రీడింగ్(ఏఎంఆర్) పరికరం రికార్డు చేస్తుంది. పీక్ సమయం పేరుతో అధిక ఛార్జీలు వసూలు చేయటానికి విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించాయి. ఉదాహరణకు ఉదయం 6 నుంచి 10 గంటవరకు, సాయంత్రం 6 నుంచి 10 గంటలవరకు పీక్ సమయంగా ప్రస్తుతం నిర్ణయించారు. ఈ సమయంలో ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తారు. వేసవి కాలంలో ఎక్కువ రేట్లు వసూలు చేసే అవకాశం ఉంది. దీనికోసమే ఈ ఏర్పాటు చేశారు. ఇది ప్రజలకు భారంగా మారుతుంది. అంతేకాకుండా ఇంకా ప్రకటనలో తెలియజేస్తూ, ఈ రెండు పరికరాల జోడింపు చాలా ప్రమాదకరమైనదిగా ఐక్యవేదిక హెచ్చరించింది. అయితే ఈ స్మార్ట్‌మీటర్‌లు ప్రీపెయిడ్ మీటర్లు కాబట్టి ముందుగానే సెల్‌ఫోన్ రీచార్జీలా డబ్బులు కట్టి రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలియజేసింది ప్రస్తుతం ఉన్న పోస్ట్‌పెయిడ్ విధానంలో బిల్లు చెల్లించటానికి 15 రోజులు గడువు ఉంటుంది. బిల్లుచెల్లించడానికి, చెల్లించకపోతే పెనాలిటీతో చెల్లించటానికి, అప్పటికీ చెల్లించకపోతే, కనెక్షన్ కట్ చేయటానికి నిర్దిష్టమైన గడువు ఉంటుంది. బిల్లు చెల్లించటానికి వినియోగదారునికి వెసులుబాటు ఉంటుంది. ఈ గడువు వరకు వినియోగదారునికి విద్యుత్ సరఫరా గ్యారెంటీ ఉంటుంది. ప్రీపెయిడ్ విధానంలో ఈ వెసులుబాటు ఉండదు. ఎప్పుడు డబ్బులు అయిపోతే అప్పుడు కనెక్షన్ కట్ అవుతుంది. పరిశ్రమలు, వ్యాపార సంస్థలు లక్షలలో విద్యుత్ బిల్లులు చెల్లిస్తుంటాయి. వాడుకున్న తరువాత చెల్లించే బిల్లు నిర్దిష్టంగా ఉంటుంది. అదే మొత్తాన్ని ముందుగా ఊహించి చెల్లించాలంటే పరిశ్రమలకు, వ్యాపార సంస్థలకు వర్కింగ్ కేపిటల్ పెరుగుతుంది. వర్కింగ్ కేపిటల్ భారాన్ని విద్యుత్ జనరేషన్ కంపెనీలు, డిస్కంల మీద నుంచి వినియోగదారుని మీదకు నెట్టివేయబోతున్నారు. దీని వల్ల కొన్ని పరిశ్రమలు మూతబడతాయి. ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది. వాడుకున్న తరువాత పేపరు మీద బిల్లు ఇస్తే ఎంతవాడామో, ఏ రేటు చెల్లిస్తున్నామో నిర్దిష్టంగా ఉంది. ప్రీపెయిడ్ అయితే యూనిట్‌కు ఎంత వసూలు చేస్తున్నారో వినియోగదారునికి తెలియదు. విద్యుత్ ఉపకరణలతో పని చేస్తున్నప్పుడు కరెంటు పోతే, సమయానికి చేతిలో డబ్బులు లేకపోతే చేసే పనులు కూడా ఆగిపోతాయి. సేవలు పొందిన తరువాత వినియోగదారుల నుంచి ఛార్జీలు వసూలుచేసే విధానం నుంచి, వినియోగదారుడు ముందుగానే చెల్లించి సేవలు పొందే విధానంలోనికి మార్పుచేసే ప్రక్రియే ఈ స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన. ఈ విధానం వలన అల్పాదాయ వర్గాలకు చెందిన వినియోగదారులను విద్యుత్ సరఫరాకు దూరంచేసే పరిస్థితికి దారితీసే అవకాశం ఉంది. వినియోగదారుడు ఎదుర్కొనే సమస్యలను కొన్ని వివరాలతో ఐక్యవేదిక ప్రకటలో తెలియజేసింది. "ఈ స్మార్ట్ మీటర్లు కేవలం మనం వాడిన విద్యుత్‌ను కొలవటానికి మాత్రమే ఉద్దేశించినవి కావు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటు వారికి, ముఖ్యంగా అదానీకి అప్పగించటానికి ఉద్దేశించినవి. ఈనాడు బయటకు మనకు కనుపిస్తున్న విద్యుత్ స్థంభాలు, విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫారాలు, సబ్ స్టేషన్లు, భవనాలు అన్నీ మనం కట్టిన పన్ను డబ్బులతో నిర్మించినవి. వీటిని ఈనాడు అక్రమంగా ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తుంటే, మన కష్టార్జితాలను కొల్లగొట్టడానికి వ్యూహాలను రచిస్తుంటే చూస్తూ ఊరుకుందామా?" అని ప్రశ్నించింది. విద్యుత్ అనేది ప్రజలకు ప్రభుత్వాలు కల్పించే సౌకర్యమని, వ్యక్తి ఆర్థికాభివృద్ధికి- దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక భాగమని, అంతే కానీ విద్యుత్ అనేది ప్రజలను పిండుకునే వ్యాపారం కాదని విద్యుత్ వినియోగదారుల ఐక్య వేదిక పేర్కొన్నది. ఇంకా ప్రకటనలో "మన పాలకులు విద్యుత్‌ను సరుకుగా మార్చి వ్యాపారం చేశారు. ఇప్పుడు వ్యాపార దశను కూడా దాటి, దోచుకు తినటానికి వ్యూహాలు రచిస్తున్నారు. దానికోసమే విధానాలను రూపొందిస్తున్నారు. మొత్తం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించటం కోసం వేగంగా పావులు కదుపుతున్నారు. అందుకోసమే తొలిమెట్టుగా స్మార్ట్ మీటర్లు అమలు చేస్తున్నారు. ఈ స్మార్ట్ మీటర్లు అన్ని విధాల నష్టమని" హెచ్చరిస్తూ, స్మార్ట్ మీటర్‌లను వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలకు పిలుపునిచ్చింది. స్మార్ట్ మీటర్ల విషయంలో గత పాలకుల వైఖరిని గుర్తుచేస్తూ ప్రస్తుత పాలకుల విధానాన్ని ప్రకటన నొక్కిచెప్పింది. "మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డికి కూటమి నాయకులకు రోజూ తగాదే నడుస్తోంది. వారి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుందన్నట్లుగా కనిపిస్తుంది. కానీ అదానీ- అదానీ మీటర్ల మిషయంలో వీరంతా ఒకటే. ఆనాడు జగన్ ప్రభుత్వం ఖరారు చేసిన అదానీ కంపెనీకి చెందిన స్మార్ట్ మీటర్లను నేడు చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దుచేయలేదు. పైగా బిగించటానికి అనుమతించి, ఈ విషయంలో ఇద్దరూ ఒకటేనని నిరూపించారు." అసెంబ్లీ- లోక్సభ ఎన్నికల సందర్భంలో చంద్రబాబు అండ్ కో మాట్లాడిన మాటలను ప్రకటనలో ప్రస్తావించారు. ఎన్నికల సమయంలో ప్రజలను ప్రలోభపెట్టి ఆ తర్వాత ప్రజలను మోసం చేశారని పరోక్షంగా పేర్కొన్నారు. "ఎన్నికలకు ముందు స్మార్ట్ మీటర్లను పెడితే పగులగొట్టమని ఎన్డీఏ నేతలు పిలుపునిచ్చారు. ఎన్నికలై అధికారంలోకి వచ్చాక అవే స్మార్ట్ మీటర్లను మన ఇళ్ళకు బిగించమని ఆదేశాలిచ్చారు. ఆనాడైనా, ఈనాడైనా పడే భారం మనమీదనే. అడ్డుకోవాల్సింది మనమే. మోడీ ఆదేశాల మేరకు, అదానీకి మన విద్యుత్ సంస్థలను అప్పగించటం కోసం మన ఇళ్ళలో ఈ స్మార్ట్ మీటర్లను చంద్రబాబు బిగిస్తున్నారు " అని పేర్కొన్నది. ఇప్పటికే స్మార్ట్‌మీటర్‌లను తమ షాపులకు బిగించుకున్న వారు ఎదుర్కొంటున్న పరిస్థితిని ప్రకటన మరోసారి ప్రస్తావించింది. కొన్ని చోట్ల షాపు యజమానలకు వస్తున్న బిల్లులను చూసి ఆయా యజమానులు గుండెలు బాదుకుంటున్నారని తెలిపింది. ఇటువంటి ఘటనలు చూసిన తర్వాత "మనం స్మార్ట్‌మీటర్‌లను అనుమతిద్దామా?" అని వినియోగదారులను ఉద్దేశ్యించి ప్రశ్నించింది. "అదాని దోపిడీని మన ఇంట్లో ప్రవేశపెడితే చూస్తూ ఊరుకోవద్దు, ప్రతిఘటిద్దాం. స్మార్ట్‌మీటర్‌లు రాకుండా అడ్డుకుందామా"ని విద్యుత్ వినియోగదారుల ఐక్య వేదిక ప్రజలందరికీ ప్రతిఘటనా పిలుపునిచ్చింది.

## కొమరోలు మల్లా పాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది



**పుల్లలచెరువు జూలై 2 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని కొమరోలు మరియు మల్లపాలెం గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న పత్తి పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీ వి.గోపి కృష్ణా మాట్లాడుతూ పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు గురించి తెలియజేశారు అలాగే అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకాలు లిస్ట్ లో పేరు లైని రైతులు మీ రైతు సేవా కేంద్రం లో ఉన్న అగ్రికల్చర్ అసిస్టెంట్ నీ కలిసి కొత్తగా అర్జీ పెట్టుకోవాలని తెలియజేశారు అలాగే ఖరీఫ్ కాలంలో సాగుచేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలి అని మరియు కౌలు రైతు రైతులందరూ మీ గ్రామంలో ఉన్న వీఆర్వోలు దగ్గరికి వెళ్లి సి సిఆర్స్ కార్డులు తీసుకోవలసినదిగా తెలియజేశారు సిసిఆర్సి కార్డులు తీసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ, క్రాప్ ఇన్సూరెన్స్ మరియు ఇతర పథకములకు అర్హులుగా ప్రభుత్వం గుర్తిస్తుంది కనుక కౌలు తీసుకున్న రైతు సోదరులందరూ సిసిఆర్స్ కార్డులను తీసుకోవలసినదిగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఏ ఈ వో మంత్రు కోటేశ్వరరావు నాయక్, ర్ యస్ కె ఈసిబ్బంది ప్రశాంత్ నాయక్, కిరణ్ మరియు రైతులు పాల్గొనారు .

# కోనేరు మురళి కుటుంబానికి జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పరామర్శ







**కాకినాడ జిల్లా జగ్గంపేట, రాజమహేంద్రవరం జూలై 2 (అఖండ భూమి న్యూస్):** రాజమహేంద్రవరం నగర ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోనేరు మురళి తనయుడు సుష్మంత్ వెంకట్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం రాజమహేంద్రవరంలోని కోనేరు మురళి స్వగృహంలోసుష్మంత్ వెంకట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కోనేరు మురళి కుటుంబాన్ని పరామర్శించిరకాలసానుభూతి తెలియజేసిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆయన వెంట రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కాకినాడ జిల్లా కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు, మురారి గ్రామ ఉపసర్పంచ్, క్లస్టర్ ఇంచార్జ్ జాస్తి వసంత్, ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ అడబాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామం బావురువక లో మురళిరాజు పర్యటన

జలుమూరు వారి కుటుంబాన్ని పరామర్శించి మురళిరాజు



**జూలై 2 (అఖండ భూమి న్యూస్):** ప్రతిపాదు మండలం బావురువక గ్రామం చెందిన 2వార్డ్ నెంబర్ జలుమూరు నాగేశ్వరావు కిడ్నీ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ ఇటీవల కాలంలో స్వర్గస్తులైనారు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆ గిరిజన నిరుపేద కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి పిల్లలకు ధైర్యం చెప్పి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో బావురువక సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ శరభవవరం ఎంపీటీసీ అమరాది కాశీ బేత అర్జున్ జలుమూరు సింహాద్రి నందా అచ్చయ్య చిరునామాల చిన్ని పెద్దమల్లాపురం ఎంపీటీసీ జలుమూరు శ్రీనువాసు జీడ్డం గణేష్ కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## లోచలిపుట్టులో,మలకపోలంలో ఘనంగాతొలి అడుగు కార్యక్రమం

ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ నాయకులు

ఏపీ టూరిజం డైరెక్టర్" కిల్లు వెంకట రమేష్ నాయుడు"





**కొయ్యూరు (పాడేరు) అల్లూరి జిల్లా జూలై 2 (అఖండ భూమి న్యూస్):** సుపరిపాలన తొలి అడుగులో భాగంగా రాష్ట్ర కూటమిప్రభుత్వం ఆదేశం మేరకు బుధవారం లోచలిపుట్టు మల్కాపొలం గ్రామాల్లో ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు అధ్యర్యంలో ఘనంగా తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.ఇందులో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటికే తల్లికి వందనం,దీపం పథకం,అన్నక్యా%శీ%టీన్లు,మెగా డిఎస్సి,ఎస్సి వర్గీకరణ,బీసీ సంక్షేమ%శీ%, గుంటలులేని రోడ్లు,సబ్సిడీ విద్యుత్, సురక్షిత ఆంధ్రప్రదేశ్, మహిళ సంక్షేమం, పోలవరం నిర్మాణం, రాజధాని ఏర్పాటు వంటి ఏన్నో విజయాలు సాదించమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీమంత్రి మత్యరాస మణికుమారి, మాజీ చైర్మన్ వంజంగి కాంతమ్మ,తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా.వెంకట సురేష్ కుమార్ ,ఎంపీటీసీ వర్తన లింగమ్మ, సీనియర్ నాయకుడు శోభ శ్రీను,యువనాయకులు వనుగు సురేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## గండేపూడి శ్రీధర్ కుమార్తె గీత అమృత ఓణీ ఫంక్షన్ కు హాజరైన జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు



**జూలై 2 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం జగ్గంపేట నియోజకవర్గంగోకవరం మండలం తంటి కొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ గండేపూడి శ్రీధర్ సీతారామలక్ష్మి దంపతుల ఏకైక కుమార్తె గీతాఅమృత రజస్వల వేడుకలకు హాజరై చిరంజీవి గీతా అమృత కు దీవించి ఆశీస్సులు అందించిన జ్యోతుల నవీన్ లక్ష్మిదేవి దంపతులు ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు, గోకవరం సొసైటీ అధ్యక్షులు ఘాజింగం సత్తిబాబు, గోకవరం మండల నాయకులు దాసరి సీతారామ కృష్ణ, మంగరౌతు రాము, తిరుమలాయపాలెం సర్పంచ్ పురంశెట్టి శివాజీ, బద్దిరెడ్డి బాబి, మల్లిరెడ్డి సిరి, నాగం వెంకటపతి, గేడ్డం బాబు తదితరులు పాల్గొన్నారు ..

## ప్రజల ఆశలకు అనుగుణంగా పనిచేస్తున్నాం

వచ్చే నాలుగేళ్లలో మరింత అభివృద్ధి....

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్







**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 2 (అఖండ భూమి న్యూస్):** కూటమిపాలనలో రాష్ట్రం పురోభివృద్ధి దిశగా పయనిస్తుందనిజగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తో కలిసి బుధవారం జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో ఏడాది లోపు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలుపరిచిన హామీలు, సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో గుర్తు చేశారు. విధ్వంసం పాలైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి వికాసం దిశగాపయనింపచేస్తున్నామన్నారు. ప్రజల ఆశయాలకు ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. నవీన్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమ పథంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, అడపా భరత్ బాబు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, ముత్యాల సత్యనారాయణ, కోడూరీ సత్యనారాయణ,కాకర్ల కృష్ణాజీ, తాతిన నాగేశ్వరరావు, గూడపాటి పెద్ద, పిండి రెడ్డమ్మ, ఈర్పిన శ్రీను, దా పర్తి సీతారామయ్య, ఆత్మకూరీ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి అధినేత జగన్ తో రాష్ట్ర యువజన విభాగం జాయింట్ కార్యదర్శి అచ్యుత్ బేటి

యువజన విభాగం నాయకులకు దిశా నిర్దేశం చేసిన జగన్మోహన్ రెడ్డి



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 2 (అఖండ భూమి న్యూస్):** వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం నాయకులు కు వివిధ అంశాలపై వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిశ నిర్దేశం చేశారని రాష్ట్ర యువజన విభాగం జాయింట్ కార్యదర్శి అచ్యుత్ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో అచ్యుత్ మాట్లాడుతూ మంగళవారం తాడేపల్లిలో వైసిపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర యువజన విభాగం సమావేశం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో ఎదుగుదలకు యువజన విభాగం పదవి అత్యంత కీలకమని దీనిని తొలి అడుగుగా మలుచుకొని ఎమ్మెల్యేలు కావాలన్నదే ఆ పదవుల్లో ఉన్న వారి లక్ష్యం అవ్వాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారని అచ్యుత్ పేర్కొన్నారు. ప్రజలతో నిత్యం మమేకమవడం ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో పలకరించడం ప్రజలకు కష్టం వచ్చినప్పుడు అండగా నిలవడం వారితో కలిసి పోరాడడం వంటివి ఈ మూడు లక్షణాలు ప్రతి ఒక్కరు లో అలవర్చుకోవాలని అప్పుడే రాజకీయాల్లో ఎదుగుతారని దిసానిర్దేశం చేసినట్లు తెలిపారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రాజకీయాల్లో ఎదుగుదలకు అవకాశం ఉంటుందని దీనికి సంబంధించి కార్యచరణ ఇప్పటినుండే మొదలు పెట్టాలని పిలుపునిచ్చారని అన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో పార్టీ ఆవిర్భావం నుండి వైసిపి ప్రభంజనం సృష్టిస్తుందని దానిని కొనసాగింపు గా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి తెలియజేసినట్లు అచ్యుత్ తెలిపారు

## గునుపూడి లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయ అధికారిని సుగుణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 2 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం లో గల గునుపూడి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారిని సుగుణ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి నారు వేసే ముందు పలు జాగ్రత్తలు పాటించాలని నారుమడిలో విత్తనము వేయడానికి 10 నుండి 12 రోజులు ముందు బాగా దున్ని కలుపు లేకుండా చూసుకొని చదును చేయాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలి



**జూలై 2 (అఖండ భూమి న్యూస్):** ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్, రాష్ట్ర నాయకుడు తిరుమలేష్ మాట్లాడుతూ..... ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఫీజులు వసూలు చేస్తూన్నారు. కొన్ని పాఠశాల యాజమాన్యలు స్కూల్ ఫీజు, యూనిఫామ్ ఫీజు బస్సు ఫీజు, ట్యూషన్ ఫీజు, డిపాజిట్ ఫీజ్, అని, ఇలా రకరకాల పేర్లతో తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఇంత చేస్తున్నా, కూడా, విద్యాశాఖ అధికారులు నిమ్మకనీరెత్తు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించాలని, డి.ఎస్.ఎఫ్ పి.డి.ఎస్.ఓ విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధమవుతామని ప్రభుత్వ విద్యాశాఖ అధికారులకు హెచ్చరిస్తున్నాము.... ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ రాజ్ కుమార్ కిరణ్ పాల్గొనడం జరిగింది.

## మహిళలు రూతు క్రమ సమయంలో పాటించవలసిన విషయాలపై అవగాహన




**పుల్లలచెరువు జూలై 2 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం, ఉమ్మడివరం చే%శీ%చు గూడెంలో బుధ వారం నాడు ఎస్ ఏ ఆర్ డి ఎస్ సంస్థ ఆధ్వర్యం లో రుతుక్రమ సమయం లో పాటించవలసిన విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో ఎస్ ఏ ఆర్ డి ఎస్ సంస్థ ఏ ఎన్ ఎం మాట్లాడుతూ, ఋతుక్రమం అనేది ప్రతి మహిళ జీవితంలో సహజమైన శరీర ప్రక్రియ. ఇది సాధారణంగా 9 నుండి 16 ఏళ్ల మధ్య ప్రారంభమవుతుంది. ప్రతి నెలా ఒకసారి రక్తస్రావం జరగడం ఇది. ఇది మహిళ గర్భధారణకు సిద్ధంగా ఉందన్న సూచన. కొందరికి ఇది ప్రారంభంలో నొప్పులు, మూర్ఛ, ఒళ్లు నొప్పులు, వికారం వంటి అసౌకర్యాలు కలిగించవచ్చు. కానీ ఇవి సహజమే. ఈ సమయంలో మానసికంగా ధైర్యంగా ఉండటం, సరైన సమాచారాన్ని పొందడం చాలా ముఖ్యం. అలాగే పీ ఎం మేడమ్ మహా లక్ష్మి మాట్లాడుతూ, ఋతు క్రమం సమయంలో తీసుకోవలసిన శుభ్రత గురించి, తీసుకోవలసి ఆహారం గురించి, అలాగే గ్రామాల్లో వీటికి సంబంధించి చాలా ఆచారాలు ఉన్నాయని అవన్నీ కేవలం మూడ నమ్మకాలు మాత్రమే అని, వివిధ రకాల చార్ట్ మరియు రోల్ ప్లేస్ వేయించి అవగాహన కల్పించడం జరిగింది. అందులో భాగంగా ప్రతి ఒక్కరికి 3 చొప్పున శానిటరీ కిట్స్ నీ అందజేయడం జరిగింది. ఇందులో ఏఎన్ఎం అంగన్వాడీ టీచర్స్ ఎస్ ఏ ఆర్ డి ఎస్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# కౌలు రైతులు గుర్తింపు కార్డులుకు దరఖాస్తులు



వ్యవసాయ అధికారి భానుప్రియ

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 2 (అఖండ భూమి న్యూస్):** అర్హులైన లబ్ధిదారులు వ్యవసాయ కౌలు రైతు గుర్తింపు కార్డులు పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని భానుప్రియ తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వ్యవసాయ అధికారిని భానుప్రియ మాట్లాడుతూ గుర్తింపు కార్డు ఉంటేనేకౌలు రైతులకు ప్రభుత్వం నుండి నుండి వర్తించే అన్ని పథకాలు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎవరైనా రైతులు కొత్తగా కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందేందుకు పంచాయతీ వీఆర్వో లను సంప్రదించి నమోదు చేయించుకోవాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు

# వై ఎన్ పాకాల లో ఈ నెల 5న సిపిఐ పార్టీ సమితి సమావేశం

మండలం సిపిఐ పార్టీ కార్యదర్శి "ఉల్లి సూరిబాబు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 2 (అఖండ భూమి న్యూస్):** మండలంలో వైన్ పాకల గ్రామంలో ఈ నెల ఐదున భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలు సూరిబాబు మాట్లాడుతూ ఈ సమితి సమావేశానికి ముఖ్య అతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పుట్టుక సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు అన్నారు. ఈ సమావేశానికి మండలంలో సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని సూరిబాబు కోరారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసిన జిలా వైద్య ఆరోగ్య శాఖ అధికారి.



**జి.మాడుగుల. జూలై 2 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిలా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. విశ్వేశ్వర నాయుడు బుధవారం ఆకస్మికంగా తనికి చేశారు. ఆరోగ్య కేంద్రం లో వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు.గర్భిణీలకు, ఎలాంటి సేవలు అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిధిలో ఉన్న ప్రతి హాస్టల్ లో తరచూ తనిఖీలు చేయాలని, అన్ని ఆశ్రమాలలో వైద్య సేవలు అందించాలని సూచించారు. తరచూ మెడికల్ క్యాంప్ లు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి బి.కిషోర్, సిబ్బంది నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ. మోసం గ్యారెంటీ



**పిట్టలవానిపాలెం జూలై 2 (అఖండ భూమి న్యూస్):** బాబు ష్యూరిటీ. మోసం గ్యారెంటీ ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తు రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పార్టీ పెద్దలు రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్.వై. వి. సుబ్బారెడ్డిని పిట్టల వాని పాలెం మండలం వైఎస్ఆర్సీపీ కలిసి వైఎస్ఆర్సీపీ స్టేట్ మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ అహ్మద్ హుస్సేన్ పిట్టలవారిపాలెం మండల వైఎస్ఆర్సిపి యువజన అధ్యక్షులు షేక్ మౌలాలి వడ్డిముక్కల డేవిడ్ సుమన్ తదితరులు పాల్గొన్నారు

# సూర్య ఘర్ పథకం నమోదు పెంచాలి



జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూలై 2 (అఖండ భూమి న్యూస్):** సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ సూర్య ఘర్ పథకం కింద సౌర విద్యుత్ అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలను విస్తృతంగా చైతన్య పరచాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక, దరఖాస్తుల నమోదు, రుణ సదుపాయం, యూనిట్ రౌండింగ్ పై సెర్ప్, మెప్మా సిబ్బంది పర్యవేక్షణ ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతోనే పురోగతి సాధ్యమన్నారు. చుండూరు, చీరాల, చినగంజాం మండలాల్లో సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి సాధించడంపై కలెక్టర్ అభినందించారు. కొరిశపాడు, యద్దనపూడి మండలాలలో పురోగతి తక్కువగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేయడం లేదా అంటూ నిలదీశారు. బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పించాలని సూచించారు. యూనిట్లు వేగంగా గ్రౌండింగ్ అయ్యేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు రహదారుల వెంట చెత్త లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. నిబంధనల ప్రకారం కాకుండా చెత్తను ఇష్టం వచ్చినట్లు డంపు చేస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చెత్తను కాల్చడం, రహదారుల వెంట చెత్తను డంప్ చేయడం సరైనది కాదన్నారు. నిబంధనల ప్రకారం చెత్త సంపద కేంద్రాలను సమర్ధంగా నిర్వహించాలన్నారు. తడి పొడి చెత్త విభజించడం ప్రతి ఇంటి వద్ద నుంచే జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భూమిలో కుళ్లిపోయే చెత్తను వేరుగా గాజు ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి చెత్త నుంచి సంపద సృష్టించే ప్రక్రియ చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రక్షాళన జరగాలన్నారు. ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకుని, నిబంధనల ప్రకారం చెత్తను తొలగిస్తూ పర్యావరణ పరిరక్షణకు సహకరించాలన్నారు. నిర్లిప్తంగా వ్యవహరిస్తే వారిపై క్రమ శిక్షణ చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఈఓపిఆర్డీలు, సెర్ప్, మెప్మా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారు మమ్ములను ఆదుకోండి



**వెల్దుర్తి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణానికి చెందిన నాయకంటి సుధాకర్ ను పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఆదుకోవాలని కోరారు. స్థానిక టిడిపి కార్యాలయం నందు తొలి అడుగు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకంటి సుధాకర్ పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కే ఈ శ్యాం బాబు మన ప్రభుత్వం వచ్చాక మీకు ప్లాస్టిక్ కాలు వేయిస్తానని చెప్పాడని తెలిపారు. అయితే ఇంతవరకు మమ్ములను ఆదుకోలేదన్నారు. మండలంలో నాతోపాటు మరికొందరికి కూడా హామీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. అయితే ఇచ్చిన మాట ప్రకారం గా పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శామ్ బాబు వికలాంగులను ఆదుకోవాలని కోరుకుందాం..

# మా గ్రామానికి తాగునీరు అందించండి మహాప్రభు



**వెల్దుర్తి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని బిందు దొడ్డి గ్రామంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. గత రెండు నెలల నుండి తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మాత్రం నిముక్కు నేరెక్కినట్లుగా వ్యవహరిస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. ఎల్ బండ గ్రామం నుండి నిత్యం తాగునీటి సరఫరా వస్తుండేది. అయితే ఈ మధ్యకాలం నుండి అక్కడినుండి నీటు చుక్కకూడా రాకపోవడంతో తాగునీటి సమస్య మరింత జటిలమైందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామ సర్పంచ్ తాగునీటి సమస్య విషయంలో పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామ ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. సన్నని నీటి దారా రావడంతో అంది అందని నీరు వస్తుందని తెలపడం జరిగింది. సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు మా గ్రామ తాగునీటి సమస్యను పరిష్కరించి మా కష్టాలు తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# వైసిపి అధినేత జగన్ తో రాష్ట్ర యువజన విభాగం జాయింట్ కార్యదర్శి అచ్యుత్ బేటి

యువజన విభాగం నాయకులకు దిశా నిర్దేశం చేసిన జగన్మోహన్ రెడ్డి



కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 2 (అఖండ భూమి న్యూస్): వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం నాయకులు కు వివిధ అంశాలపై వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిశ నిర్దేశం చేశారని రాష్ట్ర యువజన విభాగం జాయింట్ కార్యదర్శి అచ్యుత్ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో అచ్యుత్ మాట్లాడుతూ మంగళవారం తాడేపల్లిలో వైసిపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర యువజన విభాగం సమావేశం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో ఎదుగుదలకు యువజన విభాగం పదవి అత్యంత కీలకమని దీనిని తొలి అడుగుగా మలుచుకొని ఎమ్మెల్యేలు కావాలన్నదే ఆ పదవుల్లో ఉన్న వారి లక్ష్యం అవ్వాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారని అచ్యుత్ పేర్కొన్నారు. ప్రజలతో నిత్యం మమేకమవడం ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో పలకరించడం ప్రజలకు కష్టం వచ్చినప్పుడు అండగా నిలవడం వారితో కలిసి పోరాడడం వంటివి ఈ మూడు లక్షణాలు ప్రతి ఒక్కరు లో అలవర్చుకోవాలని అప్పుడే రాజకీయాల్లో ఎదుగుతారని దిసానిర్దేశం చేసినట్లు తెలిపారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రాజకీయాల్లో ఎదుగుదలకు అవకాశం ఉంటుందని దీనికి సంబంధించి కార్యచరణ ఇప్పటినుండే మొదలు పెట్టాలని పిలుపునిచ్చారని అన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో పార్టీ ఆవిర్భావం నుండి వైసిపి ప్రభంజనం సృష్టిస్తుందని దానిని కొనసాగింపు గా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి తెలియజేసినట్లు అచ్యుత్ తెలిపారు.

# విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



**జి.మాడుగుల జూలై 2 (అఖండ భూమి న్యూస్):** జి మాడుగుల మండలంలో బంధ వీధి ఆశ్రమ బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని మర్రి లక్ష్మి మృతి పై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులు పై కటిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం నాయకుడు సాగేని ధర్మాన పడల్ డిమాండ్ చేశారు. బాత్రూముకి వెళ్లి వస్తూ కాలుజారి పడిపోయి మంగళ వరం మరణించిందని యజమానం చెప్పారు కాలుజారి పడి మరణించిన లక్ష్మికి ఎటువంటి దెబ్బలు తగలకుండా మరణించడం అనుమానాలకు దారి తీస్తుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. లక్ష్మి మరణానికి సమగ్ర విచారణ జరిపించి నిజా నిజాలు నిగ్గు తేల్చి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసి గిరిజన సంఘంగా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అలాగే మృతి చెందిన లక్ష్మీ కుటుంబానికి ప్రభుత్వం 30 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించి వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు. అలాగే గిరిజన ఆశ్రమ స్కూల్స్ హాస్టల్స్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నాణ్యత లేని నాసిరకం భోజనాలు పెట్టడం వల్ల రక్తహీనతతో విద్యార్థులు మరణిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి విద్యార్థులకు పౌష్టికాహారం అప్అందించి రక్తహీనత లేకుండా చూసి విద్యార్థుల మరణాలు అరికట్టాలి అలాగే గిరిజన ఆశ్రమ హాస్టల్స్ లో హెల్త్ అసిస్టెంట్లు నియమిస్తామని అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటించారు. ఇప్పటివరకు హెల్త్ అసిస్టెంట్లు నియమించకపోవడం వలన ప్రాథమిక చికిత్స కూడా లేకపోవడం వలన మరణాలు సంభవిస్తున్నాయని ఆయన ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం గిరిజన మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం గిరిజన ఆశ్రమ హాస్టల్స్ లో హెల్త్ అసిస్టెంట్లు నియమించాలనీ ఆయన డిమాండ్ చేశారు.

# మున్సిపల్ కమిషనర్కు సమ్మె నోటీసులు



అందజేసిన కార్మిక సంఘాల నాయకులు

**చిలకలూరిపేట జూలై 2 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జాతీయ కార్మిక సంఘాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని, ఇందులో భాగంగా మున్సిపల్ కార్మికులు సమ్మెలో పాల్గొననున్నారని ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు, సీపీఐ నాయకులు చెప్పారు. ఈ మేరకు బుదవారం మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెట్టేందుకు కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సమ్మెతో కనువిప్పు కలగాలని చెప్పారు. 44 కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించారు. కార్పొరేట్ సంస్థలకు కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్రను ఖండించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో నూతన మార్కెట్ విధానాన్ని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని, రుణాలు రద్దు చేయాలని, రైతులకు అన్ని వేదాల సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలని, రోజుకు రూ.800 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో మున్సిపల్ కార్మికులు, వామపక్షాల కార్యకర్తలు క్రియాశీలకంగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సమావేశానికి సీపీఐ నాయకులు ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వేల్పుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేట పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మికులను బెంబేలెత్తిస్తున్న వడ్డీ వ్యాపారాలు








**చిలకలూరిపేట జూలై 2 (అఖండ భూమి న్యూస్):** పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మికులు వడ్డీ వ్యాపారుల ఆగడాలకు బలవుతున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి, వడ్డీలు కట్టలేక తమ ఉద్యోగాలను సైతం వదిలేసి వెళ్ళిపోతున్న దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. బ్యాంక్ పాస్ పుస్తకాలు, ఏటీఎం కార్డులు వడ్డీ వ్యాపారుల చేతిలో ఈ వడ్డీ వ్యాపారుల దౌర్జన్యం ఏ స్థాయిలో ఉందంటే, కార్మికుల బ్యాంక్ పాస్ పుస్తకాలను, ఏటీఎం కార్డులను కూడా తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారట. దీంతో కార్మికులు తమ జీతాలను నేరుగా అందుకునే అవకాశం లేకుండా పోతోంది. ఇది వారి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని హరించివేసి, వడ్డీ వ్యాపారులపై పూర్తిగా ఆధారపడేలా చేస్తోంది. గతంలోనూ ఇలాంటి పరిస్థితులే. విముక్తి కలిగించిన నామ కనకారావు గతంలో కూడా చిలకలూరిపేట పురపాలక సంఘంలో ఇదే మాదిరిగా వడ్డీ వ్యాపారుల బెడద ఉండేది. అప్పుడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండగా, మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు చొరవ తీసుకుని పారిశుద్ధ్య కార్మికులకు ఈ వడ్డీ వ్యాపారుల బారి నుండి విముక్తి కలిగించారు. వడ్డీ వ్యాపారుల అకృత్యాలకు కొన్ని ఉదాహరణలు అధిక వడ్డీలు: ఒక కార్మికుడు రూ. 10,000 వడ్డీకి తీసుకుంటే, వడ్డీ వ్యాపారులు అమానుషమైన వడ్డీ రేట్లను వసూలు చేస్తున్నారు. మరణానంతరం బెదిరింపులు: ఒక కార్మికుడు ప్రమాదకరంగానో, ఆరోగ్య కారణాలతోనో చనిపోతే, ఆ కుటుంబం తీసుకున్న అప్పు వేల రూపాయల్లో ఉన్నప్పటికీ, వారి మరణం తర్వాత రెండు నెలలకే లక్షల్లో అప్పుగా తీసుకున్నారని బెదిరిస్తున్నారట. ఇళ్ళు లాక్కోవడం: వడ్డీ కట్టలేని వారి ఇళ్ళను సైతం లాక్కొని బయటికి పంపించిన దాఖలాలు చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్నాయని తెలుస్తోంది. ప్రస్తుత అధికారులకు పారిశుద్ధ్య కార్మికుల విజ్ఞప్తి ప్రస్తుతం అధికారంలో ఉన్న అధికారులు తమకు ఈ వడ్డీ వ్యాపారుల బారి నుండి విముక్తి కలిగించాలని పారిశుద్ధ్య కార్మికులు వేడుకుంటున్నారు. వారి దీనస్థితిని అర్థం చేసుకుని, గతంలో నామ కనకారావు లాగే చొరవ తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే పారిశుద్ధ్య కార్మికుల జీవితాలు మరింత దుర్భరంగా మారే ప్రమాదం ఉంది.

**వడ్డీ వ్యాపారుల పై కాల మని కేసులు..!**

గతంలో ఇదే మాదిరిగా వడ్డీ వ్యాపారులు పారిశుద్ధ కార్మికులను వేధింపులకు గురిచేస్తున్న క్రమంలో ఆనాటి మున్సిపల్ అధికారులు ,పోలీసులు పారిశుద్ధ్య కార్మికుల అధిక వడ్డీలు వసూలు చేసేవారి ఆగడాల పట్ల కఠినంగా వ్యవహరించి కాలమని కేసులు సైతం నమోదు చేసి వారి ఆగడాలను అరికట్టేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం తో కనుమరుగైన వడ్డీ వ్యాపారులు, రూపం మార్చుకొని అధికారుల కళ్లుగప్పి యధేచ్చగా వడ్డీ వ్యాపారులు విజృంభణ చేస్తున్నారు,వీరి వడ్డీ వ్యాపారానికి లైసెన్సులు ఉండవు,అనుమతులు అంతకన్నా ఉండవు. సమాజంలో మాత్రం వీరు పెద్ద మనుషులుగా చలామణి అవుతారు వారే సచ్చిసిలూరుగా ఇతరులపై బురద జల్లుతూ ఉంటారు .వీరి అవసరానికి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ తో వ్యవహారాలు నేర్పుతారు,కావున అధికారులు ఇటువంటి వారి పై గతంలో పెట్టిన కాలమని కేసులు అంతకన్నా నాన్ బెయిల్ బుల్ కేసులు పెట్టి పారిశుద్ధ కార్మికుల జీవితాలను కాపాడాలని పారిశుద్ధ కార్మికుల కుటుంబాలు వేడుకుంటున్నాయి.



# ఇంటింటికీ 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ప్రారంభం







నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు

**పుల్లల చెరువు జూలై 2 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువులో ఇంటింటికీ 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో కూటమి ప్రభుత్వ కొత్త కార్యక్రమం చేపట్టటంతో ఎర్రగొండపాలెం నియోజకవర్గం లో , పుల్లలచెరువు గ్రామాల్లో స్థానిక ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పరిశీలకులు నాదెళ్ల బ్రహ్మం ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఏడాది పాలన, సూపర్ 6 అమలుపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రత్యక్షంగా వివరణ కరపత్రాలు పంచుతూ ప్రజల నుంచి అభిప్రాయాని సేకరించారు. కూటమి పాలనలో వివక్ష లేకుండా పథకాలు అందుతున్నాయా లేదా అని లబ్దిదారులను అడుగుతూ.. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం.. పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అని ఆయన అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో గ్రామవ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని పండగ వాతావరణంలో ప్రారంభించారు. ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుపేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న 'సూపర్ 6' హామీల పురోగతిని ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల అమలు, కీలక ప్రాజెక్టుల వివరాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేసారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడమే కాకుండా, ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు కూడా స్వీకరించారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల అమలులో వివక్షను ఎదుర్కొన్నారని, కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో 'సూపర్ 6' పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా అందుతున్నాయని వారు హర్షం వ్యక్తం చేసినట్లు ఎరిక్షన్ బాబు మీడియాకు తెలిపారు. ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పించి, ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చే దిశగా ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఎరిక్షన్ బాబు ఆనందం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పయ్యావుల ప్రసాద్ కాకర్ల కోటయ్య గజ్జల భాస్కర్ మేడికొండ అనిల్ కుమార్ మేడికొండ లక్షణ కూటమి నాయకులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# మెట్ట చర్యలు విరిగిపడి 30 గొర్రెలు మృతి

రూ.3.60 లక్షల ఆస్తి నష్టం.

**వేపాడ జూలై 2 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని రామస్వామిపేట సమీపంలో గల ఊరమెట్టపై బసచేసిన గొర్రెలు క్వారీ గోతులోకి జారిపడి సుమారు 30 గొర్రెలు అక్కడకక్కడే మృతి చెందాయి. దీంతో రూ.3.60 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామస్తులు పశువైద్యాధికారి అంచనా వేస్తున్నారు. గత ఐదు రోజులుగా కురుస్తున్న తుఫాను వర్షాలకు గొర్రెలను రాత్రి వేళల్లో ఉంచేందుకు అనుకూలమైన చోటు లేకపోవడంతో గ్రామానికి చెందిన గొర్రెల కాపరి పత్రి బాలకృష్ణ తన గొర్రెలను ఉరమెట్టపై బసచేశాడు.గొర్రెల కాపరి పత్రి బాలకృష్ణ తన గొర్రెలను ఎప్పటిలాగే మంగళవారం రాత్రి కూడా ఊరమెట్టపై బస చేయగా రాత్రి ఏం ప్రమాదం జరిగిందో తెలియదు కానీ మెట్ట చర్యలు జారీ పోవడంతో 30 గొర్రెలు మెట్ట ప్రక్కన చేసిన క్వారీ గోతులో కొండ చర్యలు ఒక్కసారిగా జారిపోవడంతో గోతిలో పడ్డ గొర్రెలు అక్కడకు అక్కడే మృతి చెందాయి. ఈ ప్రమాదం వలన కాపరికి సుమారు రూ. 3 లక్షల 60వేల వరకు నష్టం సంభవించిందని గోల్లు మంటున్నాడు. దింతో కుటుంబం జీవనాధారం కోల్పోయిందని గొర్రెల కాపరి బాలకృష్ణ లబో దిబో అంటున్నాడు. అయితే గొర్రెలకు ఇన్సూరెన్స్ లేకపోవడం వలన కాపరి తీవ్రంగా నష్టపోయారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రమాదంలో నష్టపోయిన గొర్రెల కాపరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



**పశు వైద్యాధికారి వివరణ :** మెట్ట చర్యలు జారీ పడడంతో మెట్టపై ఉంచిన గొర్రెలుక్వారీ గోతులో ఒకదానిపై ఒకటి పడటంతో ఊపిరి ఆడక మృతి చెంది ఉంటాయని బొద్దాం పశు వైద్యాధికారి ఎం.అనిల్ కుమార్ అన్నారు.ఈ విషయంపై కాపరి ఇచ్చిన పిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలన చేశామన్నారు. ఇందుకు సంబంధించి స్థానిక తహసిల్దార్ కు పిర్యాదు చేశామని తదుపరి వారి సూచనలు మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పశు వైద్యాధికారి తెలిపారు. తహసిల్దార్ జె. రాములమ్మ వివరణ కోరగా: - ఈ విషయమై మండల తహసిల్దార్ జె. రాములమ్మ వివరణ కోరగా మండలంలోని రామస్వామి పేట గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన తుఫాను వర్షాలకు గ్రామ సమీపంలో గల ఉరమెట్టపై మంగళవారం రాత్రి బస చేసిన పత్రి బాలకృష్ణ గొర్రెలు మెట్ట చర్యలు జారిపడి పోవడంతో పక్కనే ఉన్న క్వారీ గోతిలో గొర్రెలు జారీ పడడంతో 30 గోర్లు మృతి చెందాయి దీనిపై వచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామంలో పరిశీలన చేసి తదుపరి నివేదిక జిల్లా కలెక్టర్కు నివేదిస్తామని మండల తహసిల్దార్ జె. రాములమ్మ తెలిపారు.

# చొప్పెల్ల హెడ్ లాకులు చెప్పలేనన్ని సమస్యలు

## విడుదల కాని నిర్వహణ ఖర్చులు.

## శిధిలమవుతున్న షట్టర్లు,గేట్లు.

**ఆలమూరు, జూలై 2 (అఖండ భూమి న్యూస్):** సర్ ఆర్థర్ కాటన్ మహాశయుని కరుణా కటాక్షలతో గోదావరి డెల్టా ప్రాంతం సస్యశ్యామలమవుతున్న సంగతి అందరికీ తెలిసిందే. ఆ మహనీయుడు నిర్మించిన కట్టడాలలో చొప్పెల్ల లాకులు ఒకటి. 1850లో ఈ లాకును నిర్మించారు.ఆ తర్వాత వందేళ్లకు అంటే 1949లో మరోసారి స్లాబ్ ఇతర అభివృద్ధి పనులు చేపట్టారు. ఆ తర్వాత నుంచి ఈ లాకు అభివృద్ధి అంతంత మాత్రమేనని చెప్పవచ్చు. ధవలేశ్వరం బ్యారేజ్ నుంచి విడుదలయ్యే నీరు వేమగిరి వద్ద ఒకటి సామర్లకోట వైపుకు మరొకటి కోటపల్లి వైపుకు కాలువలు రెండుగా చీలి పోతాయి. ఈ కోటిపల్లి కెనాల్ కు చొప్పెల్ల హెడ్ లాకుగా నిర్మించారు.ఈ లాకు దిగువున ఆలమూరు, కపిలేశ్వరపురం, కూళ్ల,మసకపల్లి,ఎర్రపోతవరం(మంజీరా), కెవిఎమ్‌జి టైలాండ్ వద్ద సబ్ లాకులను నిర్మించారు.ఈ హెడ్ లాకు పరిస్థితే ఇలాగుంటే కింద లాకుల మరింత దయనీయంగా మారాయి.ఈ లాకుల అభివృద్ధి మాట ఎలా ఉన్నా కనీసం నిర్వహణా ఖర్చులు కూడా చాలా ఏళ్ల నుండి ప్రభుత్వం మంజూరు చేయడం లేదని ఇక్కడ పనిచేసే ఉద్యోగులు వాపోతున్నారు. చాలా లాకులు శిథిలవస్తులోనే ఉన్నాయి. కొత్తపేట నియోజకవర్గం పరిధిలో పర్యటక కేంద్రంగా ఉండే లొల్ల లాకులు కూడా శిథిలావస్థకు చేరుకున్నాయి. లక్షలాది ఎకరాల భూములను సస్యశ్యామలం చేసే ఈ నీటిపారుదల వ్యవస్థకు సంబంధించిన లాకులను పటిష్ఠ పరచాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఇటీవల పలుసార్లు అసెంబ్లీలో ప్రస్తావించారు. అందుకు సంబంధించిన అంచనాలు కూడా తయారు చేయించారు.అయితే ప్రభుత్వం నుంచి ఎందుకో చర్యలు ఉండటం లేదని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఈ లాకులు వద్ద నీటి నిల్వలను పెంచి తగ్గించడానికి కీలకంగా ఉండే షెట్టర్లకు గ్రీజు పెట్టే పరిస్థితి కూడా కానరావడం లేదు. ఈ ప్రభుత్వమే కాదు గత రెండు దశాబ్దాలుగా ఈ లాకులకు తగినంత ప్రాదాన్యత కల్పించడం లేదనే చెప్పాలి.

### చొప్పెల్ల లాకును రక్షించిన చెట్టు

శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ లాకులను చెట్టు రక్షించింది అంటే ఆశ్చర్యం కలగక మానదు. కానీ జరిగింది అదే. ఎలాగంటే 1986 వరదలకు గండి పడడంతో ఈ కాలువలోకి వరద నీరు పోటెత్తింది. పెద్ద ఎత్తున నీరు రావడంతో గేట్లు అన్నీ ఎత్తివేసినా ఈ లాకులు భరించే పరిస్థితి లేదు. అధిక నీటి ప్రవాహానికి ఈ లాకు పూర్తిగా ధ్వంసం అవుతుందని రైతులు, ప్రజలు ఆందోళన చెందారు. కాని అదృష్టవశాత్తు అదే సమయంలో పురాతన చెట్టు ఈ లాకు ముందు అడ్డుగా పడిపోయింది. దీంతో నీటి తాకిడి లాకులకు లేకపోవడంతో సురక్షితంగా నిలబడింది.







### ఈ లాకు ద్వారా 1,04,934 ఎకరాల సాగు

చొప్పెల్ల హెడ్ లాకు ద్వారా మొదటి పంటకు 1,04,934 ఎకరాలకు సాగునీటి సరఫరా జరుగుతుంది. రెండో పంటకు 94,500 ఎకరాలకు నీటి సరఫరా అందిస్తున్నారు.మొదటి పంటకు రోజుకు వెయ్యి నుండి 1300 వందల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తారు. రెండవ పంటకు పదహారు వందల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉంటుంది. ఒక క్యూసెక్కు నీటిని 70 ఎకరాలకు సరిపోయే విధంగా అప్పట్లో ఈ నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేసారు. ఈ లాకులు చాలా వరకు శిథిలావస్థలకు చేరుకున్నాయి. గేట్లు పూర్తిగా మరమత్తులకు వచ్చాయి. పడవల ప్రయాణానికి వీలుగా నిర్మించిన చాంబర్ గేట్లు పూర్తిగా చిల్లులు పడి నీరు కిందకుపోతుంది.దీంతో ఇక్కడ నీటి సరఫరా అంచనాల లెక్కలు పూర్తిగా తప్పుతున్నాయి. ఏ సమయంలో ఏ కాలువకు ఎంతంత నీరు విడుదల చేయాలనే స్పష్టమైన లెక్కల విధానం ఉంటుంది. కానీ ఈ పడవ చాంబర్ ద్వారా లెక్కకట్ట లేకుండా నీరు వెళ్లిపోతుంది.దీంతో కొన్ని ప్రాంతాల రైతులకు సక్రమంగా నీరు అందడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఇక లాకులు వద్ద పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది సంఖ్యను ఘనంగా తగ్గించేశారు. తప్పని పరిస్థితుల్లో లాకు సూపర్డెంటెంట్ పోస్ట్ తప్ప మిగిలినవి అంతంత మాత్రమే.గతంలో పనిచేసే వారందరికీ అక్కడే నివసం ఉండేందుకు క్వార్టర్స్ ఉండేవి. ఇప్పుడు అవన్నీ శిధిలావస్థలో ఉన్నాయి.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ లాకులను అభివృద్ధి పరచాలని రైతులు వేడుకొంటున్నారు.

# కష్టాల్లో ఉన్న ప్రజల్ని..రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి ఏడాదిలోనే గట్టెక్కించారు : ప్రత్తిపాటి

దేశంలో ఏ రాష్ట్రం అమలుచేయని సంక్షేమపథకాలు చంద్రబాబు పేదలకోసం అమలుచేస్తున్నారు

ప్రజల సంతోషాన్ని జీర్ణించుకోలేకే దుష్ప్రచారం చేస్తున్నారు

కే.ఎస్.ఎస్ లు పార్టీ శ్రేణులు చంద్రబాబు కష్టం, ప్రభుత్వపనితీరుతో పాటు.. వైసీపీ విషప్రచారాన్ని ప్రజలకు వివరించాలి







**చిలకలూరిపేట జూలై 2 (అఖండ భూమి న్యూస్):** కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని, కన్నీళ్లపాలైన ప్రజల్ని సంవత్సరంలోనే చంద్రబాబు నాయుడు గట్టెక్కించారని, దేశంలో ఏ రాష్ట్రం అమలుచేయని విధంగా పలు సంక్షేమ పథకాలు అమలుచేస్తూనే, రాష్ట్రాభివృద్ధికోసం ముఖ్యమంత్రి శ్రమిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.సుపరిపాలనలో తొలిఅడుగు ,ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాటి బుధవారం పట్టణంలోని పలువార్డుల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడి, ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

### తల్లికి వందనంతో ప్రభుత్వం చరిత్ర సృష్టించింది..

తల్లికి వందనం పథకంతో బిడ్డల చదువులకు కూటమిప్రభుత్వం ఎనలేని భరోసా కల్పించి చరిత్ర సృష్టించిందన్న ప్రత్తిపాటి....త్వరలోనే అన్నదాతా సుఖీభవ పథకంలో భాగంగా ప్రతి రైతుకు దశలవారీగా రూ.20వేలు అందచేయనుందన్నారు. దీపం-2పథకంలో భాగంగా సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు అందిస్తూ, వాటికి సంబంధించిన నగదును ఒకేసారి మహిళల ఖాతాల్లో వేస్తోందన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు.. మెగాడీఎస్సీ అమలు.. ప్రతినెలా ఒకటో తేదీనే ఠంచన్ గా సామాజిక పింఛన్ల పంపిణీ.. జీతభత్యాల చెల్లింపు.. ఆహారభద్రతలో భాగంగా అన్నాక్యాంటీన్ల ఏర్పాటుతో కూటమిప్రభుత్వం ప్రజల హృదయాలు గెలిచిందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్ని మంచి వ్యక్తిత్వ వికాసకేంద్రాలుగా తీర్చిదిద్దుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేదిశగా విద్యాశాఖమంత్రి లోకేశ్ పలు నిర్ణయాలు అమలుచేస్తున్నారని ప్రత్తిపాటి తెలియచేశారు. పెట్టుబడుల ఆకర్షణతో పాటు.. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తున్నారని, ఇప్పటికే ఆ దిశగా రాష్ట్రానికి 9.50లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించారని ప్రత్తిపాటి తెలిపారు.

### మంచి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసే వారిని ప్రజలు తరిమికొట్టాలి...

పనిచేసే ప్రభుత్వ పనితీరు ఎలా ఉంటుందో ప్రజలు గమనించాలని, పనిగట్టుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నవారిని తరిమికొట్టాలని ప్రత్తిపాటి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలకు మంచిచేయడాన్ని జీర్ణించుకోలేకనే రౌడీరాజకీయాలు చేస్తూ, సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటివారిని ప్రజలు శాశ్వతంగా రాష్ట్రం నుంచి బహిష్కరించాలని ప్రత్తిపాటి సూచించారు. తల్లికి వందనం డబ్బులు పడనివారు.. ఎక్కడ సమస్య ఉందో తెలుసుకోవాలని, సచివాలయ సిబ్బందితో మాట్లాడి సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. గతప్రభుత్వంలో ప్రజల ముఖాల్లో భయం.ఆందోళన కనిపిస్తే, ఈ ప్రభుత్వంలో చెరగని చిరునవ్వు, చెక్కుచెదరని నమ్మకం కనిపిస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. కే.ఎస్.ఎస్ (కుటుంబసాధికార సారథులు), పార్టీ శ్రేణులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వపనితీరును వివరించి, ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడంతో పాటు.. దుర్మార్గులు చేస్తున్న దుష్ప్రచారంపై ప్రజల్ని అప్రమత్తం చేయాలని ప్రత్తిపాటి ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా మాజీమంత్రి ప్రత్తిపాటి 13, 14, 17 వార్డుల్లో పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. వారి ఆలోచనలు.. అభిప్రాయాలు తెలుసుకోవడంతో పాటు, వారు తనకు తెలియచేసిన సమస్యలపై అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర పార్టీ కార్య నిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా,పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, క్లస్టర్ ఇంచార్జ్ ముల్లా కరిముల్లా తదితరులు పాల్గొనడం జరిగింది.

# కితాబు లో భారీ వర్షానికి కూలిన స్కూల్ షెడ్ భవనం



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 2 (అఖండ భూమి న్యూస్):** మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ ఈదురు గాలుల వర్షాలకు మారుమూల కితాబు లో పాఠశాల భవనం (రేకుల షెడ్) నేలకూలిపోయింది. దీంతో ఆ గ్రామంలో పాఠశాలకు వెళ్ళే విద్యార్థులకు వసతి సౌకర్యం లేని పరిస్థితి నెలకొంది. కొయ్యూరు మండలం వెలగలపాలేం పంచాయితీ శివారు ఎత్తైన కొండపై నున్న ' కితాబు ' లో బుదవారం పాఠశాల షెడ్ నేల కూలిపోయింది. దీంతో ఇక్కడ చదివే 25 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం లేని పరిస్థితి ఏర్పడినట్టు ఆ గ్రామస్తులు మరియు వై స్ ప్రసిడెంట్ వెంకటేశ్వర్లు, ప్రభాకర్, లక్ష్మణరావు తదితరులు తెలిపారు. ఈ గ్రామానికి గత ఐదేళ్ళ క్రితం పాఠశాల నిర్మాణానికి అప్పటి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ 29 లక్షలు నిధులు మంజూరు చేసినట్టు గ్రామస్తులు తెలిపారు.అయితే అప్పటి ఇక్కడ పనిచేసిన టీచర్ మరియు కాంట్రాక్ట్ కలిపి ఆ స్కూల్ భవనాన్ని కేవలం పిల్లర్స్ వరకు నిర్మించి అసంపూర్తిగా దీనినీ వదికేసినట్టు గ్రామానికి చెందిన వైస్ ప్రసిడెంట్ మరియు పిల్లల తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, ప్రభాకర్ లు తెలిపారు. అధికార్లు తక్షణమే స్పందించి గాలికి కూలీ పోయిన స్కూల్ రేకుల షెడ్ ను నిర్మించాలని, అసంపూర్తి గా ఉన్న పాఠశాల భవనాన్ని పూర్తి చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పాడి అభివృద్ధి కోసమే అర్. కొత్తూరు లో మహిళా డైరీ ప్రారంభం.

పశు వైద్యాధికారి రాజేష్ వెల్లడి.




**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూలై 2 (అఖండ భూమి న్యూస్):** మారుమూల ప్రాంతాల్లో ఉన్న గ్రామాలతో సైతం పాడి అభివృద్ధి పెంపొందించేందుకు మహిళా రైతులు ముందుకు వస్తున్నారని దీంతోనే అర్. కొత్తూరు లో మహిళా డైరీ ప్రారంభించినట్టు పశు వైద్యాధికారి కె. రాజేష్ తెలిపారు. కొయ్యూరు మండలం అర్. కొత్తూరు లో బుదవారం ఏజెంట్ రామీనాయుడు, పెద్దలు శ్రీను తదితరుల ఆధ్వర్యంలో విశాఖ డైరీకి అనుసంధానంగా ఏర్పాటు చేసిన మహిళా డైరీ నీ ప్రారంభించినట్టు వైద్యాధికారి రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ డైరీ ప్రోత్సాహం తో మారుమూల గ్రామాల్లో సైతం పాడి అభివృద్ధికి ప్రతిపాదిస్తున్నప్పటికి చాలా గ్రామాల్లో సెంటర్లు ఏర్పాటు కు ముందుకు రావాలని కొరటం చేసినట్టు తెలిపారు. ఇప్పటికి ఈ మండలంలో అర్. కొత్తూరు లో తొలిప్రయత్నంగా మహిళా సంఘాలతో సమావేశమావగా నేటికీ ముందుకు రావటంతో బుదవారం విశాఖ డైరీ కి అనుసంధానంగా పాలకేంద్రం ప్రారంభిస్తున్నట్లు వైద్యాధికారి రాజేష్, డైరీ ప్రసిడెంట్ రమినాయుడు తెలిపారు.ఈ సెంటర్ నుండీ రోజు వంద లీటర్ల పాల ను డై రీ కి పొసేందుకు రైతులు ముందుకు వచ్చినట్టు తెలిపారు. రానున్న రోజుల్లో మరికొంత మంది పాలను అందించేందుకు రావాలని కోరామన్నారు.ఈ కార్యక్రమం లో పెద్దలు ఏజెంట్ శ్రీను,రామానాయుడు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సారధ్యంలోనే రాష్ట్ర అభివృద్ధి





**క్రిష్ణగిరి జూలై 2( అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోనే రాష్ట్రం అభివృద్ధి బాట పడుతుందని పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ నబి సాహెబ్ అన్నారు. బుధవారం మండలంలోని కోయిలకొండ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఏడాది కాలంలో రాష్ట్రంలో చేపట్టిన వివిధ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు ,ఎంపీలు, ఎమ్మెల్సీలు అందరూ రాష్ట్ర అభివృద్ధిని మరిచి తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులను కార్యకర్తలను అణగదొక్కెందుకు అన్ని విధాలుగా ప్రయత్నించారన్నారు. అభివృద్ధిలో వెనుకబడిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మళ్లీ తిరిగి అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చేసుకొని అడుగులు వేస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందడం ఇష్టంలేని వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీ ఏడాది కాలంలో రాష్ట్రంలో చేపట్టిన వివిధ ప్రజా సంక్షేమ పథకాలపై విషం చిమ్ముతున్నారని ఆయన ధ్వజమెత్తారు. రాబోయే నాలుగేళ్లలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి చేయడమే టిడిపి కూటమి ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి ఈశ్వరయ్య, మండల కార్యదర్శి గురుస్వామి, క్లస్టర్-7 ఇన్చార్జి రఫీ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ను ప్రతిపాడులో ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా





**ప్రత్తిపాడు జూలై 2 (అఖండ భూమి న్యూస్):** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరిట చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమం ను ప్రత్తిపాడు తోట వీధిలో ఎమ్మెల్యే సత్యప్రభ ప్రారంభించారు కార్యక్రమంలో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో మరియు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని అమలు చేసిన సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే ప్రతీ ఇంటికి వెళ్లి వివరించారు.. ఏడాది కాలంగా రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాస్వామ్య పాలనను, గత పాలనలో జరిగిన రాక్షస పాలనకు మధ్య వ్యత్యాసం ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే స్థానికులను కోరారు పార్టీ శ్రేణులు తో కలిసి కరపత్రాలు పంచుతూ నిర్వహించిన ఈ ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే ప్రజల సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నారు.. సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాము అన్నారు ఎన్డీఏ కూటమి పాలన ఎలా ఉంది అని ఎమ్మెల్యే అడిగినప్పుడు స్థానికులు అద్భుతంగా ఉంది అని, ముఖ్యంగా రోడ్లు బాగున్నాయని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు మరియు పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్టు

మీడియా సమావేశం నిర్వహించిన అర్బన్ సీఐ రమేష్






**చిలకలూరుపేట జూలై 2 (అఖండ భూమి న్యూస్):** పట్టణం మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో జరిగిన ద్విచక్ర వాహనాల దొంగతనాలకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపిన అర్బన్ సీఐ రమేష్ తెలిపారు. అర్బన్ సీఐ రమేష్ చెప్పిన వివరాల ప్రకారం వాహనాలు తనిఖీ చేస్తుండగా, ముగ్గురు వ్యక్తులు ఒక స్కూటీపై అనుమానాస్పదంగా వెళ్తూ కనిపించారు.పోలీసులు వారిని పట్టుకుని విచారించగా, వారి పేర్లు పోలాస్ ఉదయకిరణ్ (పురుషోత్తంపట్నం), కొడవతు జశ్వంత్ నాయక్, మరియు కొడవతు బాలస్వామి నాయక్ (వీరిద్దరూ చిలకలూరుపేట టౌన్, సుగాలి కాలనీకి చెందినవారు) అని తెలిసింది. వీరు ముగ్గురు చెడు అలవాట్లకు బానిసలై, మద్యం మరియు గంజాయి తాగడం వంటి వ్యసనాలకు డబ్బుల కోసం ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్నారని విచారణలో వెల్లడైంది.చిలకలూరుపేట టౌన్, వెలకాని, తెనాలి ప్రాంతాల్లో సుమారు 11 ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు వారు ఒప్పుకున్నారు. అందులో చిలకలూరుపేటకు చెందిన 6 స్కూటీలు, ఒక బుల్లెట్, ఒక ఎన్ఎస్ బైక్, ఒక ఎంటీ బైక్ ఉన్నాయి. తెనాలికి చెందిన ఒక స్కూటీ, వెలకాని కి చెందిన ఒక బుల్లెట్ ను కూడా దొంగిలించారు.

**దొంగిలించిన వాహనాలను..**

నరసరావుపేట రోడ్డులోని దబ్బలగూడెం దగ్గర ఒక ముళ్ళపొదల ప్రదేశంలో దాచి, అవసరమైనప్పుడు ఒక్కొక్కటిగా అమ్ముతున్నారని పోలీసులు తెలిపారు. పోలీసులు ఈ 11 బైకులను రికవరీ చేశారు.చివరగా, చిలకలూరిపేట అర్బన్ సిఐ రమేష్ ప్రజలకు ఒక విజ్ఞప్తి చేశారు. నేరాలు జరగకుండా నివారించడానికి మరియు దొంగతనాలను గుర్తించడానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని, కాబట్టి ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పట్టణంలో ఇప్పటికే దాదాపు 800 సీసీ కెమెరాలు ఉన్నాయని, ప్రజల సహకారంతో మరింత మంది పెట్టుకుంటే నేరాలను నియంత్రించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై చెన్నకేశవులు, ఎస్సై రహమతుల్లా, ఎస్సై హాజరత్తయ్య, పలువురు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల్ డాకూర్ గ్రామంలోని నిన్న కురిసిన వర్షానికి కూలిన ఇల్లు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** నిన్న మొన్న కురిసిన భారీ వర్షాలకు డాకూర్ గ్రామాలో బీసీ కాలనీలో కుండ పోత వర్షానికి నాని కూలి కూలిపోయింది. అందులో ఎవరు లేనందున తప్పిన ప్రమాదం. ఇప్పటికీ పట్టించుకోని అధికారులు దారిన పోయే వాళ్లకి ఇబ్బందిగా ఉంది.

# ఒకేరోజు రెండు అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించిన ఫౌండేషన్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలో ఎన్నో అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించిన ఫౌండేషన్, ఈరోజు లింగంపల్లి ఫ్లైఓవర్ కింద చనిపోయి పడి ఉన్న ఒక శవాన్ని గుర్తించిన పోలీసులు అంత్యక్రియల కోసం ఫౌండేషన్ ను సంప్రదించడం జరిగింది, అలాగే కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని యాచకుడు చనిపోయిన విషయం తెలిసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా వాళ్లకి ఎవరూ లేకపోవడంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. సమాజం పట్ల మాకు ఉన్న బాధ్యతను నిర్వర్తించడానికి ఎప్పటికీ దేవేందర్ రాజు, పృథ్వీరాజ్ గారి సహకారంతో కృషి చేస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు అన్నారు.లి



# సంగారెడ్డి జిల్లా బోరంచ పోచమ్మ టెంపుల్ లో భక్తుల సందడి అమ్మవారికి బోనాలు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కాంసెన్సీ మనూరు మండలం లో ఉన్నటువంటి బోరంచ పోచమ్మ టెంపుల్ ప్రజలతో కలకలలాడింది. ఎక్కడెక్కడ నుంచో వచ్చి మొక్కుబడులు చెల్లించి గుండు గీయించుకొని అర్చనలు చేయించుకున్నారు. శ్రీ బోరంచ పోచమ్మ తల్లి అమ్మవారి ఆశీర్వాదం అందరికీ కలగాలని ప్రార్థిస్తూ ఆషాడ మాసం పూర్తిగా బోనాలు జరుగుతాయని దేవదయ యాజమాన్యం తెలియచేశారు.

# దాతల సహకారంతో పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ







**సంగారెడ్డి జిల్లా సదాశివపేట ప్రతినిధి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** -ఎన్. శంకర్, మండల విద్యాధికారి, సదాశివపేట మండలం. బుధవారం సదాశివపేట మండలంలోని నందికంది ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులకు గ్రామ మాజీ ఎంపీటీసీ జయశ్రీ-శ్రీనివాస్ లు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. పాఠశాలలో ముందుగా వనమహోత్సవం భాగంగా మొక్కలు నాటడం జరిగిందని,అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు స్కూలు బ్యాగులు అందించి, విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందించిన జయశ్రీ శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది,ఇదేవిధంగా మండలంలోని గ్రామాల వారీగా ప్రభుత్వ పాఠశాలల చదివే పేద విద్యార్థులకు సహాకారం అందించిడానికి దాతలు ముందుకు రావాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్.ఎం వినయకుమార్, ఏఏపిసి చైర్ పర్సన్ హంసమ్మ, హెచ్.ఎం బసవయ్య, సిఆర్పిలు ఝాన్సీరాణి,రాజేశ్వర్, టీచర్స్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# మున్నూరు కాపు జిల్లా అధ్యక్షునిగా కలిగోట ప్రశాంత్ నియామకం

మున్నూరు కాపు అభివృద్ధికి తోడ్పడతా.. ప్రశాంత్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై: 02 (అఖండ భూమి)** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట మున్నూరు కాపు సంఘంలో బుధవారం తెలంగాణ మున్నూరు కాపు సంఘం ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనమాల ప్రవీణ్, మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అధ్యక్షతన తెలంగాణ మున్నూరు కాపు నిజామాబాద్ జిల్లా అధ్యక్షునిగా కలిగోట ప్రశాంత్ ను నియమించారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, మున్నూరు కాపు అభివృద్ధికి తోడ్పడతానని ప్రశాంత్ తెలిపారు.

# ఆశ్రమంలో డి. ఏం. అండ్ .ఎచ్ .ఓ ఆకస్మిక తనికి



**జి.మాడుగుల. జూలై 2 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, మరియు ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఏ పాడేరు ఆదేశానుసారం ఈరోజు జి.మాడుగుల మండలం పరిధి బందవీధి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను అకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి విశ్వేశ్వర నాయుడు తెలియజేశారు. గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో తేది మంగళవారం మరణించిన 8 వ తరగతి విద్యార్థిని మర్రి లక్ష్మీ మరణానికి గల కారణాలను ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలు, విద్యార్థుల ఆరోగ్యం, వైద్య పరీక్షలు చికిత్సలపై ఉపాధ్యాయులు మరియు వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించడం జరిగిందని మరణానికి గల కారణాలను సేకరించి పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు తెలియజేశారు. అకాల వర్షాల కారణంగా డయేరియా, మలేరియా, డెంగ్యూ టైఫాయిడ్ మున్నగు వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున జిల్లా పరిధిలో ఉన్న 64 పి.హెచ్.సి ల వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసి వాటి ఆదారంగా పరిధిలో ఉన్న పాఠశాలలను సందర్శించి వైద్య శిబిరాలను ఏర్పాటుచేసి ప్రతి విద్యార్థినీ, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించాలని రికార్డులలో నమోదుచేయాలని ఆదేశించారు. పాఠశాలలో చదువుచున్న విద్యార్థినీ విధ్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు ప్రత్యేక నిఘా ఉండాలని, వారియొక్క ఆరోగ్య విషయంపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని తెలియజేశారు. అనారోగ్యం సంబావించిన వెంటనే సమీప పి.హెచ్.సి వైద్యాధికారులకు లేదా ఆరోగ్యశాఖ సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ఉన్నత వైద్యం అవసరమైనప్పుడు ఉన్నతాసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం కొరకు వారి కుటుంబ సభ్యులకు ఆసుపత్రి వైద్యంపై అవగాహన కలిపించాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. విశ్వేశ్వర నాయుడు గారు విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సమతులిత ఆహారం, నియమిత శారీరక వ్యాయామం, మరియు నివారక ఆరోగ్య సంరక్షణ గురించి కాచి చల్లార్చిన నీటిని లేదా క్లోరినేషన్ చేసిన నీటినే త్రాగాలని వారికి అవగాహన కల్పించారు. అనంతరం జి.మాడుగుల పి.హెచ్.సి ని సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందులను, రికార్డులను తనిఖీ చేశారు, ఎపిడమిక్ సీజన్ కారణంగా అన్నీ వ్యాధులకు సరిపడ మందులను అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారికి సూచించారు.

# ఏడాది కూటమి పాలనలో లక్ష50వేల గృహాలు పూర్తి

జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట జూలై 2 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల ప్రజలను మభ్యపెట్టి పబ్బం గడుపుకున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాటి పాలనలో నిజాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుండటంతో ప్రజలు విస్తుపోతున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో వైసీపీ ప్రభుత్వం చేసిందంతా ఆర్భాటమేనని, ఇల్లు కాదు ఊళ్ళు కడుతున్నామని చెప్పిన జగన్ 2019 నుంచి 2024 మధ్య జగనన్న కాలనీల పేరుతో పూర్తి చేసింది కేవలం 2లక్షల 6వేల గృహాలేనన్న నిజం వెలుగులోకి వచ్చిందన్నారు.

**జగనన్న కాలనీల పేరుతో అంతులేని అవినీతి...**

అప్పట్లో కొండలు గుట్టలు స్మశానాల దగ్గర ఊరు చివరన ఉన్న స్థలాలను అధిక ధర వెచ్చించి కొనుగోలు చేసి వైసీపీ నేతల జేబులు నింపినున్నారని, జగనన్న కాలనీలో పేరుతో అంతులేని అవినీతి చోటు చేసుకుందని బాలాజి ఆరోపించారు. చిలకలూరిపేటలో సైతం ఇటువంటి అవినీతి చోటు చేసుకుందని, కోట్ల రూపాయలు చేతులు మారాయని తెలిపారు. రాష్ట్రంలో జగనన్న కాలనీల్లో స్థలాలు ఇచ్చిన 18,34,000 మందిలో 6,34,000 మందికి ఇళు మంజూరు చేయకుండా ఐదేళ్ళు దగ్గా చేశారని, వీటిలో చాలా మందికి ఆ స్థలాలు ఎక్కడున్నాయో కూడా చూపించలేదన్నారు. ఇల్లు మంజూరు చేసిన 12 లక్షల మందిలో అవి నివాసయోగ్యమైనవి కాక 3,54,000 మంది ఒక్క ఇటుకు



కూడా పడలేదన్నారు. నిర్మాణ సామగ్రి ధరలు భారీగా పెరగడంతో ఒక్కో ఇంటికి ఇచ్చే రూ. లక్ష80,000 కట్టేందుకు సరిపోవని, అదనపు సాయం కింద రాష్ట్ర ప్రభుత్వం మరికొంత ఇవ్వాలని లబ్దిదారులు వేడుకున్న జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని గుర్తు చేశారు. . కూటమి ప్రభుత్వం వచ్చాక వారి మొర ఆలకించి ఎస్సీ ఎస్టీ బీసి ఆదివాసి గిరిజనులకు అదనపు సాయం ప్రకటించిందన్నారు. ఎస్సీలకు బీసీలకు రూ. 50,000 ఎస్టీలకు రూ. 75,000 ఆదివాసి గిరిజనులకు రూ. లక్ష చొప్పున అదనపు సాయం అందించి ఇళ్ల నిర్మాణం వేగం చేసిందని వెల్లడించారు. . ఏడాది పాలనలోనే లేఔట్లలో 80,000 గృహాలు లబ్దిదారులు సొంతంగా కట్టుకున్నవి కాగా మరో 70,000 కలిపి మొత్తంలక్ష50వేల గృహాలను పూర్తి చేసిందని వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలి





కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి..

ఆర్మూర్ మున్సిపల్ లో అభివృద్ధి పనుల ప్రగతిపై అధికారులతో సమీక్ష..

సీజనల్ వ్యాధుల నియంత్రణ, వనమహోత్సవం..

-ఎల్ఆర్ఎస్ అనుమతులపై అధికారులకు దిశా నిర్దేశం..

నిజామాబాద్, జూలై 2 (అఖండ భూమి న్యూస్): పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పురోగతి సాధించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్మూర్ మున్సిపాలిటీని సందర్శించి, పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు, ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుదారులకు అనుమతుల మంజూరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 617 మందికి ఇళ్లను మంజూరు చేయగా, కేవలం 183 మాత్రమే గ్రౌండింగ్ జరిగాయని అధికారులు, వార్డు ఆఫీసర్ల పనితీరును ఆక్షేపించారు. పరిస్థితి ఇలాగే ఉంటే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని ఎలా సాధిస్తారని నిలదీశారు. అలసత్వ వైఖరిని వీడాలని, ఇకనైనా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైతే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరూ నిర్మాణం చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులకు మెప్మా ఆధ్వర్యంలో రుణాలు ఇప్పించేలా చొరవ చూపాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా మహిళా సంఘాలలో సభ్యులుగా లేనట్లయితే, వారిని సభ్యులుగా చేర్పించి రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటికే సభ్యులుగా ఉన్న వారికి మూడు రోజులలో, కొత్తగా సభ్యత్వం కల్పించే వారికి వారం వ్యవధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల వరకు రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. తాను వచ్చే వారం మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. తీసుకున్న రుణాన్ని ఇంటి నిర్మాణానికి వెచ్చించేలా నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు. కాగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..**

వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా మలేరియా, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్ధీకరణ అనుమతి మంజూరు చేయాలన్నారు. రెండు పడక గదుల ఇళ్లను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కేటాయించేలా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పోర్టల్ లో లబ్ధిదారుల వివరాలు వెంటదివెంట అప్డేట్ చేయాలని అన్నారు.

**-ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను కలిసిన కలెక్టర్..**

సమీక్ష అనంతరం కలెక్టర్ ఆర్మూర్ పట్టణంలోని 11, 12 వార్డులలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులను వారి నివాసాల వద్దకు వెళ్లి కలిశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మంజూరీ లభించినందున వెంటనే పనులు ప్రారంభించాలని హితవు పలికారు. ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యలు ఉంటే, మెప్మా ద్వారా రుణం ఇప్పిస్తామని, ఉచితంగా ఇసుక సరఫరా చేయిస్తామని, ఆయా దశల నిర్మాణాలను బట్టి వెంట వెంటనే రూ. 5 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తోందని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు ఉన్నారు.

# మార్కెట్ షెటర్లను అర్హులకు కేటాయించలి,అనర్హులను తొలగించాలి

ఎస్సి మోర్చా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కోడి రమేష్



**బెల్లంపల్లి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో నూతన కూరగాయల మార్కెట్ లో డ్రా సిస్టం గతంలో కలెక్టర్ సమక్షంలోనే జరిగిన విషయం తెల్సిందే.కూరగాయలు అమ్ముకునే వారికీ కాకుండా రాజకీయ నాయకుల భార్యలకు,వారి బందువులకు షేటర్లు కేటాయించారాని ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ ఆరోపించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ... కొన్ని సంవత్సరాలుగా కూరగాయల మార్కెట్ ను నమ్ముకొని కూరగాయలు అమ్ముకుని జీవనం సాగిస్తున్న వ్యక్తులను కాదని,చాటుమాటుగడబ్బుకు అమ్ముడుపోయి,కూరగాయలు అమ్ముకునేవారి పేర్లను పక్కనబెట్టి వేరే వారి పేర్లను డ్రా లో తీసినట్టుగా చూపించి వారికీ మార్కెట్ షెటర్లు కేటాయించరన్నారు.ఇది కూడా ఒక్క జిల్లా కలెక్టర్ ముందు,ఇలా జరగడం ఆ పేరు తోకల మౌనిక భర్త పేరు కొమ్ము సురేష్,మాజీ కౌన్సిలర్,తోకల మౌనిక ఏరోజు కూడా కూరగాయలు అమ్మిన దాకలాలు లేవని, అధికార బలంతో ఆమెకు షెటర్ కేటాయించరన్నారు.ఇది ఎంతవరకు సమా%శీ%జసమో చెప్పాలన్నారూ.జిల్లా కలెక్టర్ అనర్హుల పేర్లను వెంటనే తొలగించి,మార్కెట్ ను కూలగొట్టిన సమయంలో ఫోటోలు వీడియోలు తీసిన ప్రకారం ఎక్కడి వారికి అక్కడే షెటర్లు కేటాయించాలని,అలాగే బెల్లంపల్లి మాజీ మున్సిపల్ కమిషనర్ ను,బిల్ కలెక్టర్ విజయ్ ని వెంటనే సస్పెండ్ చేసీ,వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు.లేనియెడల బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామనీ హెచ్చరించారు...

# పాశమైలారం పరిశ్రమలో జరిగిన పెను విషాద ఘటనా స్థలాన్ని పరిశీలించిన దామోదర్ రాజనర్సింహ, నిర్మల జగ్గారెడ్డి, నీలం మధు, అధికారులు పరిశీలించి బాధ్యత కుటుంబాలకు భరోసా కలిపి ఇవ్వడం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 2 (అఖండ భూమి న్యూస్):** పాశమైలారం సిగాచీ పరిశ్రమలో జరిగిన పెనువిషాద సంఘటనా స్థలాన్ని ఈరోజు ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్, చైర్మన్ ఎంఏ ఫహీం, పటాన్చెరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, అధికారులతో కలిసి పరిశీలించి బాధిత కుటుంబాలకు భరోసా కలిపి ఇవ్వడం . అలాగే పటాన్చెరు ధ్రువ, మదీనాగూడ ప్రణామ్ ఆసుపత్రిలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని తెలియజేశారు.

# టిడిపి సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు





**వెల్దుర్తి / కర్నూలు రూరల్ జూలై 2 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం సుపరిపాలన తొలి అడుగు ఒక సంవత్సరం గడిచి పథకాలను అందించడంలో విజయ దంక మోగించామని టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణమునందు టిడిపి కార్యాలయం నందు బుధవారం మండలంలోని టిడిపి శ్రేణులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అడుగులు వేస్తుందన్నారు. తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, దీపం పథకం, యువతకు ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు సంక్షేమం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, అదేవిధంగా సంవత్సర కాలంలో రాష్ట్రానికి అనేకమైన కంపెనీలు రాష్ట్రంలో నెలకొల్పారని తెలిపారు. వెల్దుర్తి మండలంలోని టిడిపి నాయకులు ఏకంగా ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరం పాటుపడాలని అన్నారు. అదేవిధంగా మండలంలో వర్గ పోరు లేకుండా అందరం ఒకే దారిలో నడవాలని తెలిపారు. వర్గ పోరు అన్నది సుపరిపాలనకు ఆటంకం కలుగుతుందన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు తో చర్చ జరుగుతామన్నారు. నీ వర్గం నా వర్గం అన్నది తేడా లేకుండా ప్రజాసేవలో నిమగ్నం అవ్వాలన్నారు. లేకపోతే ఇబ్బందులకు గురవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు టి బలరాం గౌడ్, తెలుగు యువత నాయకులు గుండ్రాతీ సుధాకర్, బీసీ సాధికారిక స్టేట్ కన్వీనర్ అమర్నాథ్ గౌడ్, చర్ల కొత్తూరు పుల్లయ్య, రామళ్లకోట రామకృష్ణ ఆచారి, మంగంపల్లి శీను, ఎల్ బండ మహిధర్ రెడ్డి, మాసపోగు బజారు, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559